తీన్మార్
తెలుగు దినపత్రిక

# వన్ నేషన్-వన్ వోటర్ లిస్ట్...

వన్ నేషన్-వన్ ఎలక్షన్ తో పాటు వన్ నేషన్-వన్ వోటర్ లిస్ట్ అంటూ రెండు నినాదాలను బీజేపీ కార్యకర్తలకు అందించారు. స్థానిక ఓటర్ల గుర్తింపు, వారితో సంపర్కం, బీజేపీకి ఓటు వేసేలా మోటివేట్ చేయడం... ఇలా గ్రౌండ్ లెవెల్లో కీలకమైన పాత్ర పోషించే పన్నా ప్రముఖ్ లతో మోడీ ఇంటరాక్ట్ అయ్యారు. లోకల్ వోటర్ లిస్టులో ఒక్కో పేజీకి ఒక్కో ఇంచార్జిని బీజేపీవారు ఈపాటికే నియమించుకున్నారు. ఆ పేజీలో ఉండే ఓటర్లను కలవడం, వారితో స్నేహం పెంచుకోవడం, బీజేపీకి ఓటు వేసేలా వారిని మోటివేట్ చేయడం... వారిద్వారా మరింత మంది ఓటర్లను ప్రభావితం చేసేందుకు వారిని సోషల్ మీడియాలో కూడా యాక్టివేట్ చేయడం... ఇదీ పన్నా ప్రముఖ్ ల పని. మరి లోకల్ లెవెల్లో పనిచేసే పన్నా ప్రముఖ్ లకు జాతీయ సబ్జెక్టయిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే అంశాన్ని ఎందుకు వినిపించారు? ఇక్కడే ఉంది అసలైన కిటుకు. బీజేపీని ప్రజలంతా జాతీయపార్టీగా ఆదరిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే జాతీయ పార్టీగా మాత్రమే చూస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాల్లో మోడీకి మరో ప్రత్యామ్నాయం లేదని సామాన్య ఓటర్లు సైతం చెబుతున్న మాట. అక్కడివరకు బానే ఉంది. ఎటొచ్చీ రాష్ట్రాల అసెంబ్లీల్లోనే బీజేపీ నెంబర్ పెద్దగా వర్కవుట్ అవడం లేదు. రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు ఉంటేనే ఎమ్మెల్సీల సంఖ్య పెరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోనే రాజ్యసభ సభ్యుల కేటాయింపు జరుగుతుంది. రాజ్యసభలో తగినంత బలం ఉంటేనే ఏ బిల్లయినా పాస్ అవుతుంది. లేకపోతే బీజేపీ నాయకులు అనుకున్న బిల్లులేవీ ఆమోదం పొందవు. ఇప్పుడు కూడా బీజేపీకి రాజ్యసభలో తగినంత బలం లేదు. అందుకే రాష్ట్రాల అసెంబ్లీల మీద బీజేపీ హైకమాండ్ కన్నేసింది. ప్రజల్ని బీజేపీ వైపు మొగ్గు చూపేలా చేయాలంటే స్థానిక పన్నా ప్రముఖ్ లే ఎంతో కీలకం. వారి ద్వారానే వన్ నేషన్-వన్ ఓటర్ లిస్ట్ కోసం ఓటర్లను సమాయత్తం చేసి వన్ నేషన్-వన్ ఎలక్షన్ దిశగా మోటివేట్ చేయడమే అసలైన ఉద్దేశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.దేశమంతా గర్వించే 370 ఆర్టికల్ రద్దు నిర్ణయంతో బీజేపీ కీర్తి విపరీతంగా పెరిగిపోయింది. సామాన్య జనానికి బాగా కనెక్ట్ అయింది. అటు రాంమందిర్ ఇష్యూను కూడా ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా కోర్టు ద్వారా పరిష్కారం దొరకడానికి ఎంతో సక్సెస్ ఫుల్ గా కృషి చేశారు. ఇన్ని పాజిటివ్ అంశాలున్నప్పుడు ప్రజల్ని ఆయా రాష్ట్రాల్లో కూడా తమకే ఓటు వేసేలా ఎందుకు చేయరాదన్నదే మోడీ జమిలి కామెంట్లలోని పరమార్థంగా చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటే రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరిగితే ఎంపీ అభ్యర్థులతో పాటు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థులను కూడా తమవారినే చట్టసభల్లోకి ప్రజలు పంపిస్తారని మోడీ-షా ద్వయం ఆలోచిస్తున్నారు. అందుకే గత కొంతకాలంగా జమిలి అంశాన్ని ముందుకు తెస్తున్నారు. అదే జరిగితే బీజేపీ ప్రాభవం విపరీతంగా పెరుగుతుందని, ఆ హవాను తట్టుకోవడం ప్రాంతీయ పార్టీలకు అయ్యే పని కాదన్న అభిప్రాయాలున్నాయి. క్రితంసారి ఎన్నికల్లో కేసీఆర్ దాదాపు ఏడాది కాలాన్ని కోల్పోయి తెలంగాణను ముందస్తు ఎన్నికల్లోకి దించడానికి ఇదే భయం కారణమన్న వ్యాఖ్యానాలున్నాయి. అప్పుడు జమిలి కాకపోయినా.. కేసీఆర్ ముందస్తుకు వెళ్లారంటే ఇక జమిలి గనక ఖాయమైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. బీజేపీయేతర పార్టీలకు పట్టుకున్న భయం కూడా ఇదేనంటున్నారు విశ్లేషకులు. మరి జమిలి అనగానే సరిపోతుందా.. అది అంత సులభమా? అంటే కానే కాదు. దేశానికి స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో జమిలిగానే ఎన్నికలు జరిగాయి. ఖర్చులు తగ్గడానికి, అభివృద్ధి పనులు ఆగకుండా ఉండడానికి ఇప్పుడు కూడా అదే మంచిదన్న అభిప్రాయాలున్నా.. ఆచరణలో అందుకు ఇబ్బందికరంగా మారిన అంశాలెన్నో ఉన్నాయి. వివిధ రాష్ట్రాలకుండే పాలనా కాలం వేర్వేరుగా ఉండడం దగ్గర నుంచి ఒకవేళ దేశమంతా జమిలికి వెళ్లి రాష్ట్రాల అసెంబ్లీలు, కేంద్ర ప్రభుత్వం ఒకేసారి కొలువుదీరినా ఏదైనా రాష్ట్రంలో ఏదైనా కారణం చేత ప్రభుత్వం బర్తరఫ్ అయితేనో, రాష్ట్రపతి పాలన వస్తేనో మళ్లీ ఎలక్షన్ కు వెళ్లాల్సి ఉంటుంది. మరి అలాంటప్పుడు జమిలి ఏ విధంగా సక్సెస్ అవుతుందన్నది ఓ ముఖ్యాంశం. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉంది. రాజ్యాంగంలోని 352, 356, 360 ఆర్టికల్స్ ద్వారా విచక్షణాధికారాలు కేంద్రానికి సంక్రమించాయి. అలాంటివాటిని ముందుగా సవరించాల్సి ఉంటుంది. అదేజరిగితే రాష్ట్రాలకుండే ఫెడరల్ పవర్స్ కూడా ఎంతో కొంత దెబ్బ తింటాయన్న అభిప్రాయాలు కూడా లేకపోలే దు. మరి ఈ పరిస్థితుల్లో తేనెతుట్టె లాంటి అంశాన్ని మోడీ కదిలిస్తే ఎలాంటి రియాక్షన్స్ వస్తాయి.. అవి ఏ మేరకు మంచి ఫలితాలి స్తాయన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. అందుకే మోడీ తెలివిగాజమిలి మీద విస్తృతంగా చర్చించాలంటూ జనాన్నినెమ్మ దిగా ఆ వైపు ఆలోచింప జేస్తున్నారని, అలా సమయం చూసుకొని జమిలిని ప్రకటించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయాలు న్నాయి. మరి మోడీ ఏం చేస్తారో ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయ్యాక ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

# అల్పాహారం అందించడం విద్యార్థులు మేధస్సు పెరుగుతాయి

**- విద్యార్థులలో ఏకాగ్రత, విద్యా ప్రమాణాలు మెరుగు పడుతుంది**

**- జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి**









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి అల్పాహర పథకాన్ని వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి హాజరైన జిల్లా కలెక్టరు, జిల్లా రెవిన్యూ అడినషల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎంపీపీ నూతి రమేశ్ రాజు, జడ్పిటిసి వాకిటి పద్మ, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్దన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోళ్ల లలిత, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రమంతటా ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ పాఠశాల చొప్పన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం క్రింద విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభమైనదని, ఈనెల 26 నుండి ప్రతి పాఠశాలలో అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు మార్పులు తేవడం జరిగిందని, ప్రభుత్వ స్కూళ్లలో మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, మన ఊరు మన బడి కార్యక్రమాల



క్రింద ప్రభుత్వ పాఠశాలలో 12 అంశాలలో మౌళిక వసతులతో ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి చెందుతున్నాయని, రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రయివేటు స్కూళ్ల కన్నా ప్రభుత్వ స్కూళ్లలో వసతులు ఇంకా పెరుగుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో, టెక్స్ట్ పుస్తకాలతో, పాటు నోట్ బుక్స్ వచ్చాయని, విద్యార్థులకు కావలసిన బుక్స్, డ్రెస్సులు ప్రభుత్వమే సమకూరుస్తున్నదని, మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, విద్యార్థులకు కావలసిన అవసరాలను ప్రభుత్వమే అందిస్తున్నదని, రాత్రి డిన్నర్ తప్ప అన్నింటిని ప్రభుత్వమే మంచి ప్రమాణాలతో అందించడం జరుగుతున్నదని, ఇంగ్లీషు మీడియంలో కూడా బోధన ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లల బాగు కోసం ఆలోచించే వసతులను ప్రభుత్వమే కల్పిస్తున్నదని, ప్రభుత్వం విద్యా రంగానికి ఇన్ని వసతులు కల్పిస్తున్నదంటే అందుకు ఒకే లక్ష్యముందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను విద్యార్థులు అందిపుచ్చుకొని తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని అన్నారు. తలిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని, విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని కోరారు. పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకుంటారని, ప్రతి రోజూ ఉదయం 8-45 గంటలకు అల్పాహారం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ, అలింకో భాగస్వామ్యంతో దివ్యాంగ చిన్నారులకు ట్రైసైకిళ్లను అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు పి.రమేశ్, కె.యశోద, పి.భాగ్యమ్మ, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హరిజన వార్డ్ లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన నిరంజన్ రెడ్డి

**- ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యత, హాజరు, ఉత్తీర్ణత శాతం పెరిగింది**

**- దేశంలో ప్రధాన సమస్య కులవ్యవస్థ**

**- పేదరికం ప్రపంచంలోని అన్ని దేశాలలో ఉన్నది**

**- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని హరిజన వార్డు లో విద్యార్థులకు అల్పాహార కార్యక్రమంను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణలో విద్య వ్యవస్థ బలోపేతమైనది, ప్లాస్టిక్ అన్ని దేశాలలో ఉన్నది, పర్యావరణ సమస్య అన్ని దేశాలలో ఉన్నది, పచ్చదనం, అటవీ శాతం సమస్య అన్ని దేశాలలో ఉన్నది, వీటన్నింటిని జయించుకుంటూ ఆయా దేశాలు ముందుకు సాగుతున్నాయి. ప్రపంచంలోనే ఎక్కడా లేని కులవ్యవస్థ సమస్య భారతదేశంలో ఉన్నది. అటువంటి జాడ్యాన్ని తొలగించగలిగేది పాఠశాల మాత్రమే. అందుకే అందరిలో సమభావన పెంచడానికే పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించడం జరిగిందని, పాఠశాలలో పుస్తకాలతో పాటు విద్యార్థులు ఈ సమాజాన్ని అధ్యయనం చేయాలి. ప్రజల స్థితిగతులను, పరిసరాలను అధ్యయనం చేయాలి. విద్యార్థులుగా ఉన్నప్పుడే ఎక్కువగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది, మేధోపరమైన అధ్యాపకులకు సమాజంలో ఉన్నతమైన గౌరవ ఉంటుంది. ప్రపంచానికి తెలియని విషయాన్ని తెలుసుకుని పదిమందిని నడపగలిగిన వారే నాయకుడు. అధ్యయనం చేసిన తర్వాత బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. మన ఊరు - మన బడి పథకం కింద పాఠశాలలు, వాటిలో మౌళిక వసతులను మెరుగు పరిచారని, ప్రైవేటు పాఠశాలలు ఒక భ్రమ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. పోటీ పరీక్షలలో చురుకైన యువత బయటకు వస్తుండడం మంచి పరిణామం అని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. నాణ్యమైన సన్నబియ్యం అన్నంతో మధ్యాహ్న భోజనంతో పాటు, విద్యార్థులకు ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేస్తున్నాం అనే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు సత్యమ్మ, లక్ష్మి నారాయణ, పాకనటి కృష్ణయ్య, నక్క రాములు, నాయకులు కృష్ణ యాదవ్, బీరయ్య, నక్క మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు సమయంలో రైతులకు గుర్తింపు కార్డ్ అవసరం

**- వ్యవసాయ అధికారి ఏఓ ఆర్.వాణి**




పాలేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ పత్తి పంట సాగు చేసిన రైతులందరూ కొనుగోలు కేంద్రాలకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకువెళ్లాలని, ఆధార్ ఆథెంటికేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ ఆథెంటికేషన్ లేనట్లయితే పత్తి కొనుగోలు జరగదని తెలిపారు. ఆధార్ కార్డు లేని వారు ఎవరైనా ఉంటే ఆధార్ కార్డు కొరకు అప్లై చేసుకుని ఎన్రోల్మెంటు స్లిప్పుతో పాటు డ్రైవింగ్ లైసెన్సు, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్, పాన్ కార్డు వంటి ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం పత్తి, మిరప, వరిలో వచ్చేటటువంటి చీడపీడలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా పండ్ల మొక్కలు వేయుటకు ఆసక్తి గల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుసింగారం గ్రామ సర్పంచ్ ఖాదర్ బాబు, వంశీకృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఫలితాల్లో నందివనపర్తి యువత హవా



**- సత్తా చాటిన యువతకు బిఎన్ఆర్ ట్రస్ట్**

**- గ్రామ సర్పంచ్ చే ఘనంగా సన్మానం**

యాచారం, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): ఇటీవల వెలువడిన పోలీస్ ఫలితాల్లో నందివనపర్తికి చెందిన యువత హవా కొనసాగించిన తీరును చూసి బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉదయ శ్రి హర్షణీయం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచినందుకు వారి ప్రతిభను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సాహపరిచినందుకు గాను వాళ్ళు బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉదయ శ్రీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 100 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ

**- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన నెలపట్ల గ్రామస్తులు**



పాలేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, నేలపట్ల గ్రామంలో వివిధ పార్టీలకు సంబంధించిన 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో జాయిన్ అయ్యారు. తొలుత గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కందాళ గులాబీ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే నేలపట్ల గ్రామంలోని ఎస్సి కాలానికి చెందిన పలువురు కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కందాళను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు మద్దతు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో ఆయన వెంట నడుస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు నేలపట్ల గ్రామంలో వివిధ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ బలోపేతం చేయడానికి డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామాసహాయం బాలకృష్ణ రెడ్డి, ఎండీ అసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, : నాబార్డు ఆధ్వర్యంలో ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాబార్డు గ్రామీణ మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. 15 రోజుల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు 750 ట్కస్టైపెండ్ అందిస్తారని తెలిపారు. గ్రామానికి చెందిన వంగ పుల్లమ్మ, ఎల్లారెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాలను రవీందర్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు సిరిగిరి లక్ష్మి, అజ్మీర బాల్యానాయక్, ఎంపీటీసీ మూడావత్ కవిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, గ్రామాధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల్, నాబార్డు డీజీఎం మనోహర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సుదర్శన్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, కొత్తింటి హన్మంతరెడ్డి, రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, అంజిరెడ్డి, నాబార్డు బృందం సభ్యులు నరేశ్, మల్లికార్జున్, కరుణాకర్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**
**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్**




పెబ్బేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): ప్రజలకు వివిధ సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం 12వ రోజు పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆశా కార్యకర్తలు అరగంట పాటు రాస్తరోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 28,000 మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు ప్రారంభం నుండి ఇప్పటి వరకు, ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్, తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వీరిని మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం చాలా దారుణమని ప్రభుత్వం ఉద్యమ సమయంలో ఎన్నికల సమయంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలను రద్దు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం సరైన పద్ధతి కాదు కేసీఆర్ ప్రభుత్వమ, ఆశా కార్యకర్తలు అడుగుతా ఉన్నటువంటి సమస్యలు గొంతెమ్మ కోరికలు కావు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని చెప్పి, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పుడు. కనీసం సంక్షేమ పథకాలు అయినా అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది కదా, అందుకే సంక్షేమ పథకాలను దూరం చేశావు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించమని కోరుతున్నాం. పారితోషకం లేని పనులను చేయించకూడదు, పెండింగ్ లో ఉన్నటువంటి టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర బిల్లులను చెల్లించాలని కోరుతున్నాం. ఆశల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ గా డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం, ప్రభుత్వానికి ఒకే విషయం చెప్పదలశం ఆశలపై ఆధిపత్యం చేయాలనుకుంటే, చరిత్రలో బిఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగవడం ఖాయం అని చెప్పి హెచ్చరిస్తున్నాం, ఆశా కార్యకర్తలు తెలంగాణ ఆడపడుచులను ఇంగిత జ్ఞానం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికి లేకపోవడం మహిళా సమాజాన్ని అవమానపరిచే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉంది, ఆశ కార్యకర్తల సమ్మెను సమస్యలు పరిష్కారం చేసి విరమించాలని చెప్పి కోరుతా ఉన్నాం, లేనిపక్షంలో ప్రభుత్వం ఆశల ఆవేశానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, చెన్నమ్మ, సువర్ణ, చిన్నమ్మ, సుల్తానా బేగం, కృష్ణవేణి, జ్యోతి, మహేశ్వరి, మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం







చిట్యాల, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా అన్నారు. చిట్యాల మండలం, గుండ్రాంపల్లి గ్రామంలో కీ. శే పానుగుల్ల సైదులు గౌడ్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి పానుగుళ్ళ సుజాత శ్రీసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో శ్రీఆధ్య హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామస్థులకు బీపీ, షుగర్ వ్యాధులకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 370 మందికి వైద్యులు డా. రాకేష్, డా. మోహన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఎస్ఐ రవి వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండి డి. రాజు, ఆసుపత్రి సిబ్బంది మౌనిక, పావని, రాజు, క్రాంతి నాయకులు మారగోని శివశంకర్ గౌడ్, అంతటి శ్రీనివాస్, బొడిగే సైదులు, పానుగుల్ల వెంకటేశం, బుస్సు లింగస్వామి, బొడిగె బాలరాజు, పానుగుల్ల పవిత్ర, కుంభం భాషయ్య, బొడిగె బక్కశెట్టి, అంజన్ కుమార్ ( బబ్బులు), బొడ్డు శ్రీనివాస్, బొడ్డు స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు

**- నిర్వహించిన వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్**



యాచారం, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాల్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 177 వ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలో 1857 వ సంవత్సరంలో సిపాయిల తిరుగుబాటు కంటే ముందు భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి వడ్డెర జాతిని భారతదేశానికి తెలియజేసిన మహానుభావుడు అసువులు బాసినాడు అని నేటి తరానికి వడ్డే ఓబన్న వీరత్వాని, ఆశయాలను గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ, జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్, మాల్ పట్టణ వార్డు మెంబర్ వరికుప్పల తిరుమలేష్, మండల నాయకులు గండికోట రాజు, దేరంగుల శ్రీనివాస్ వరికుప్పల శ్రీనివాస్, గండికోట రాజేష్,మాల్ గ్రామ అధ్యక్షులు దేరంగుల ఈశ్వరయ్య, పెద్దలు వరికుప్పల శ్రీను, దండుగుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 176 వర్థంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): తుర్కయాంజాల్ లో వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 176 వర్థంతి ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వడ్డె ఓబన్న హాజరై చిత్రపటాన్నికి పూల మాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ వడ్డె ఓబన్న స్వాతంత్ర్యం పోరాటం లో గెరిల్లా యుద్ధం చేశన్నారని అన్నారు. ముఖ్యంగా బ్రిటిష్ వారి కాలంలో రాయసీమ ప్రాంతంలో పాలేగాల్ల పోరాటంలో ముఖ్యభూమిక పోషించిచారన్నారు. సైరా నర్సింహ్మా రెడ్డికి సర్వసైన్యాధక్ష్యులుగా ఉండి బ్రిటిష్ వారి పై విరోచిత పోరాటం చేశారని అన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో కరువు విలయతాండవం చేస్తున్న సమయంలో ప్రజలు పన్నులు కట్ట లేని పరిస్థితి లో దుర్బబర జీవితం కడిపారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉంటూ బ్రిటీష్ ప్రభుత్వం పై గెరిల్లా యుద్ధం చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి తో వడ్డెర వృత్తిదారులు ఐక్యపోరాటాల ద్వారానే వడ్డెర వృత్తిదారుల హక్కులు సాదించూకోవాలని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు, పల్లపు ఆంజనేయులు, పందిగోట్టి ఎల్లయ్య, గండికోట సత్యం, వరికుప్పల రాంబాబు, నర్ర శ్రీధర్, వేముల మల్లేష్, బోదాసు తిరుపతయ్య, వరికుప్పల నర్సింహ్మా, వరికుప్పల వేంకటేష్, బోదాసు నగేష్, గండికోట కృష్ణ, బైముతుకుల్ల శ్రీనివాస్, నర్ర బిక్షపతి, ఇరుగదిండ్ల నర్సింహ్మా, నర్ర రాములు, కొత్తగూడెం సత్తయ్య, గుండ్ల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెన్

## సందడి చేసిన అను ఇమ్మాన్యుయేల్

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రముఖ వస్త్ర వ్యాపార చందన బ్రదర్స్ బ్రాంచ్ శుక్రవారం రోజు తుర్కయంజాల్ లో ప్రారంభమైంది. స్టార్ హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి షాప్ ఓపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా చందన బ్రదర్స్ సంస్థ అధినేత మాట్లాడుతూ ఇక నుండి తుర్కయంజాల్, చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు ట్రాఫిక్‌లో గంటలతరబడి ప్రయాణాలు చేసి సిటీకి వెళ్ళి షాపింగ్ చేయవలసిన అవసరం లేకుండా తుర్కయంజాల్ లో తమ బ్రాంచ్‌ను ఓపెన్ చేసినట్లు తెలిపారు. కుటుంబమంతటకీ షాపింగ్ ఒకోచోట చేసుకునేవిధంగా పట్టు, ఫ్యాన్సీ,హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్ట్రన్వేర్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్వేర్, ఎథినిక్వేర్లతో సహా ఒక్కో విభాగానికి ఒక్కో అంతస్థు కేటాయించామన్నారు. అందరికి అందుబాటు ధరలకే బట్టలు విక్రయిస్తున్నామని అంతేకాకుండా ఈ షాప్ ద్వారా చాలా మందికి ఉపాది కలిపిస్తున్నామని చెప్పారు. ఈ ప్రారంభోత్సవ వేడుకను ఇంతటి ఘనవిజయం చేకూర్చినందుకు కస్టమర్లకు, పోలీస్ శాఖ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పండగల సాయన్న పోరాట స్పూర్తి భవిష్యత్ తరాలకు అందించాలి

**- 25 వేల మందితో వనపర్తిలో పండగ సాయన్న విగ్రహం ఆవిష్కరణ**
**- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం)లో నిర్వహించిన ముదిరాజ్ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రూ.2 కోట్లతో వనపర్తిలో మత్స్యకారుల భవనం 5వ తేదీన శంకుస్థాపన, ముదిరాజ్ లను బీసీ ఏ లో చేర్చేందుకు నా వంతు కృషి. కులాలు తాత్కాలికం, మానవ సంబంధాలు శాశ్వతం అన్నారు. ఆధునికత, విద్య పెరిగిన తర్వాత సమాజంలో సమూల మార్పులు వస్తాయి. ఒకనాడు గ్రామాలలో రెండు గ్లాసుల పద్ధతిపై నిత్యం గొడవలు జరిగేవి, సాంకేతికత పెరిగి పేపర్ గ్లాసులు వచ్చాక సమస్య పరిష్కారం పెరిగిపోయింది. మారుతున్న సమాజంలో కులాలకు అతీతంగా వృత్తులను స్వీకరిస్తున్నారు. కష్టం చేసిన బతికిన వారు గొప్పవాళ్లు, రాబోయే ఏడాదిలో మత్స్యకారులకు ఇబ్బందులు లేకుండా చెరువులు, కుంటలను పరిశుభ్రం చేస్తాం అన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి విశేషంగా విచ్చేసిన ముదిరాజు బిడ్డలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్ ముదిరాజ్, ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొలెమోని లక్ష్మయ్య, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ బాల్ రాజు, బీఆర్ఎస్ పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, కంచె రవి, నందిమల్ల శ్యామ్, భువనేశ్వరి, పుట్టపాకుల మహేష్, బీఆర్ఎస్ నేతలు ఆవుల రమేష్, కాగితాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి జర్నలిస్ట్ కి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- జర్నలిస్ట్ లు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి**
**- మంత్రి జర్నలిస్టులందరికీ సమాన న్యాయం చేసినప్పుడే, జర్నలిస్టులకు గౌరవం ఇచ్చినట్లు అవుతుంది**
**- ప్రశ్నించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**



వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): అక్రిడేషన్ తో పాటు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్లాట్లు ఇవ్వాలని దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నాలుగో పిల్లర్ గా ఉన్నారు. పొట్ట చేత పట్టుకొని కనీసం ఇల్లు కూడా లేని పత్రిక విలేకరులకు తప్పనిసరిగా సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం అందరికీ విలేకరులందరికీ ప్లాట్లు కాని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేకరులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయాయని, విలేకరులందరికీ సామాన్య న్యాయం చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని త్వరగా మిగితా విలేకరులకు వెంటనే ప్లాటు ఇవ్వాలని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలకు భారీగా విరాళం

**- అందజేసిన వనపర్తి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి**
**- పెబ్బేరు బిజెపి పట్టణ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు**



వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెబ్బేర్ పట్టణానికి చెందిన 4వ వార్డ్ వినాయక నగర్ లో ఉన్న సూపర్ కింగ్స్ యూత్ సభ్యులకు వనపర్తి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞా రెడ్డి 30 వేల రూపాయలు మరియు పెబ్బేర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు 20వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. అంతేకాకుండా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో పెబ్బేరు పట్టణానికి మంచి పేరు ఉందని, కులమత భేదం లేకుండా అందర్నీ ఐక్యత తో కలుపుకొని హిందూ సాంప్రదాయం పరంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అనుజ్ఞ రెడ్డికి యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఆడపడుచులకు సర్కారు సారే

**- 7వ, 25వ వార్డులో బతుకమ్మ చీరల పంపిణీ**
**- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆడపడుచులకు సర్కార్ తరపున ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరల పేరున సారే పంపడం జరుగుతుందని నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 7వ మరియు 25వ వార్డులకు కలిపి పీర్ల గుట్ట కమ్యూనిటీ హాల్లో కౌన్సిలర్ రాములు యాదవ్, పద్మ రవి లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ తో కలిసి వార్డు మహిళలకు బతుకమ్మ చీరలను ప్రమోద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారి పండుగలకు కానుకలను అందిస్తారని అందులో భాగంగా బతుకమ్మ చీరలను అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని బతుకమ్మ పండుగను కుటుంబ సభ్యులు అందరితో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడపరచులకు ఈ సారెను ఇవ్వడం జరుగుతుందని, ఆడపడుచుల ఆత్మగౌరవం పెంచడమే బతుకమ్మ చీరల పంపిణీకి ప్రధాన ఉద్దేశం అని ప్రమోద్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క మహేష్, వార్డు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**- నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ వంగూర్ ప్రమోద్ రెడ్డి**



పెబ్బేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): మృతుని కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటామని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి భరసాను ఇచ్చారు. పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావు పల్లి గ్రామంలో శుక్రవారం మగురాయి మహేష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి మృతుని నివాస గృహం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ను అందచేశారు. కండ్ల ముందు ఉంటూ అకాల మరణం చెందడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో కులగణన చేపట్టిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**- రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు చేరవేయాలి**

**- ప్రజా సంఘాలు, ఐక్యవేదిక డిమాండ్**



వనపర్తి టౌన్, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): దళిత వాడలో నిర్వహించిన సమావేశంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిఐటియు కార్యదర్శి గోపాలకృష్ణ, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, మిద్దె నాగష్, బీఎస్పీ నాయకులు వెంకటేష్, చటమోని రాము, ఆంజనేయులు, రమేష్ తదితరులు ప్రసంగిస్తూ, అన్ని సక్రమంగా చేస్తామంటున్న మోడీ, మరి కులగణనను ఎందుకు చేయడం లేదు. బీహార్ రాష్ట్రంలో కుల గణన చేసి చూపించారు కదా. వారు చేసిన పని దేశం మొత్తం ఎందుకు చేయడం లేదని, మొదట కులగలను చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రిజర్వేషన్లు చట్టసభల్లో కల్పించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు ప్రశ్నించారు. ఈరోజున రెండు మూడు శాతం ఉన్న కులాలలో 70% వరకు పదవులు అనుభవిస్తున్నారని, 85 శాతం ఉన్న ప్రజలు 10 శాతం చట్టసభలలో ఉంటున్నారని, దీనివలన సమన్యాయం జరిగేలా లేదని, దీనిపై దేశం మొత్తం జాగృతం చేయాలని, ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో ఉండీ వారి హక్కులను కాపాడవలసిన అవసరం ఉందని దానిలో భాగంగా కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును మేమే చేశామని సంకలు గుద్దుకోకుండా, ఈ కులగలను చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సత్వర అవకాశాలను కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా త్వరలో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని, అలాగే రాష్ట్రం మొత్తం మీద దీనిపై ఉద్యమాలకు పిలుపునిస్తామని చెప్పారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గం






వలిగొండ, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు ఇవ్వడంలో అంతర్వేంటని ప్రశ్నిస్తూ వలిగొండ మెయిన్ రోడ్డు పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే పోలీసుల చేత అరెస్టు చేయించడం ఏమిటని వారు నిలదీశారు. ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం పట్ల అభ్యంతర వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పేద ప్రజల కోసం గ్రామాలలో గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బోళ్ల శ్రీనివాస్, తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కమిటీ ఎన్నిక



లక్సెట్టిపేట, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కమిటీని రాష్ట్ర, జిల్లా బాధ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షులుగా పోరెడ్డి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపెల్లి రవీందర్, జాయింట్ సెక్రటరీగా ఐలవేణి సౌమ్య, ట్రెజరర్ గా మునుకుంట్ల అపూర్వ, మీడియా అధికార ప్రతినిధిగా బోనగిరి కుమార్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ జనరల్ సెక్రటరీ తోట సతీష్, స్టేట్ కమిటీ ట్రెజరర్, జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ముడుసు మహేష్, స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మగ్గిడి భవానిలు అభినందించి, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గెస్ట్ ఫ్యాకల్టీకి ప్రతి నెల కాన్సలిడేటెడ్ శాలరీ, ఆటో రెన్యువల్ కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ అరుణ కుమారి, రాయలింగు, రజిత,స్వప్న, స్వర్ణలత, రమణ, విజయ్, అనిత, మౌనిక, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం

**- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**



ఆలేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): సీఎం కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాలకు సంచిత న్యాయం కలుగుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని వైయస్ఎన్ గార్డెన్ లో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతా విస్తరించడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్, వంగాల శ్రీశైలం, బండ పద్మ పర్వతాలు, వడ్ల నవ్య శోభన్ బాబు, తదితరులు ఉన్నారు.

# ఏఓ మహేష్ ఆధ్వర్యంలో ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ సంకల్ప సప్తాహ కార్యక్రమం

పలిమెల, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ సంకల్ప సప్తాహ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో కృషి మహోత్సవ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మాట్లాడుతూ వెస్ట్ డికాంపోసర్ ఉపయోగాలు, నానో యూరియా, నానో డిఏపీ, భూసార పరీక్షా చేసుకోవాలని రైతులకు చెప్పడం జరిగింది అలాగే, ప్రత్తి, మిరప పంటలు పరిశీలించి తేగుళ్ళ సమస్యలు వాటి సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో, పృథ్వీ రాజ్, ఏపీఓ సునీత, టిఏ ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు




# పాలేరు బరిలో ఉండి తీరుతాను

**- స్థానిక మహిళగా నాకు అవకాశం ఇవ్వాలి**

**- చివరి వరకు సీటు కోసం పట్టు విడవను**

**- తెలంగాణ రాష్ట్ర మహిళా మాజీ ఉపాధ్యక్షురాలు రామాసహాయం మాధవి రెడ్డి**







పాలేరు, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): వచ్చే ఎన్నికల్లో పాలేరు నుండి బరిలో ఉంటానని తెలంగాణ రాష్ట్ర మహిళా మాజీ ఉపాధ్యక్షురాలు రామా సహాయం మాధవి రెడ్డి తన అనుచరుల వద్ద మాట్లాడినట్టు విశ్వసనీయ సమాచారం. ఇటీవల పాలేరు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలపై తన అంతరంగాన్ని బయటపెట్టారనీ, పాలేరు అసెంబ్లీ సీట్లను నాకే ఇవ్వాలని, ఎన్నో ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం పడిన కష్టాన్ని ఏఐసీసీ, టీపీసీసీ గుర్తించి ఆమెకే సీటు కేటాయిస్తుందని కూడా ఆశాభావం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో పాలేరు బరిలో ఉండడం ఖాయం అని తెలిపారు అని గుసగుసలాడుకుంటున్నారు. అయితే ఇప్పటికే అనేక మంది కాంగ్రెస్ నాయకులు పాలేరు అసెంబ్లీ నుండి పోటీలో నిలిచేందుకు ఉర్విల్లుతున్నారు. ఇటువంటి సమయంలో ఆమె పాలేరు బరిలో ఉంటానని చెప్పడం, గురువారం ఆమె పుట్టినరోజు వేడుకను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా జరపడం, ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. అదే రోజు ఆమె పుట్టినరోజు వేడుకకు వచ్చిన కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ కూడా ముమ్మాటికి పాలేరు బరిలో ఉండనున్నట్లు సమాచారం ఇచ్చారని, దానికి కార్యకర్తల నుండి కూడా మద్దతు లభించిందని తెలుస్తోంది. అయితే ఇటీవల పలు సందర్భాల్లో కూడా మాధవి రెడ్డి పాలేరు సీటుకి నేను అర్హురాలినీ అని చెపుతున్నారు. చూడాలి మరి పాలేరు సీటును ఆశిస్తున్న మాధవి రెడ్డి కి అవకాశం దొరికేనా లేదా అనేది మరి కొన్ని రోజుల్లో తెలియనుంది.

**కేసీ వేణుగోపాల్ నీ కలిసిన మాధవి రెడ్డి.**

శుక్రవారం ఢిల్లీలో టెన్ జనపథ్ లోనీ ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను మాజీ మంత్రి రేణుక చౌదరి అధ్వర్యంలో రామా సహాయం మాధవి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమె పాలేరు నియోజకవర్గంలో గత నాలుగున్నర ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం శ్రమపడిన విషయాన్ని అలాగే పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్టు వివరించారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు టికెట్ ను తనకే కేటాయించాలని కోరారు.

# అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఇది సీఎం కేసీఆర్ మరో చారిత్రక నిర్ణయమని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించేందుకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈయొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ కృపేష్, సర్పంచ్ మల్లీశ్వరి జంగయ్య, పీఏసిఎస్ వెంకట్ రెడ్డి, ఎంఈఓ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.






# పత్తి కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి

**- ప్రభుత్వ మద్దతు ధర రూ.7020/-**

**- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): పత్తి కొనుగోళ్ల ప్రక్రియను పక్కా ప్రణాళికతో, సాఫీగా జరపాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన మార్కెట్ కమిటీల కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, కాటన్ పర్చేసింగ్ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో సమావేశమై జిల్లాలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తూ జిల్లాలో ఒక లక్షా 2 వేల 777 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని, 5 లక్షల 13 వేల 888 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం వుందని, కొనుగోళ్ల కోసం జిల్లాలోని భువనగిరి, మోత్కూర్, ఆలేరు, చౌటుప్పల్, వలిగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలలో 14 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7020/- మద్దతు ధర ప్రకటించడం జరిగిందని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను రైతులు పొందేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని, రైతు ఆధార్ నెంబరు తన బ్యాంక్ ఖాతాను అనుసంధానం అయి ఉండాలని, బయో మెట్రిక్ విధానం ద్వారా జరిగే కొనుగోళ్లపై రైతులకు విశదీకరించాలని, ఇందుకోసం వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతువేదికలు, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల మైక్ సెట్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, కొనుగోళ్ల మిల్లుల వివరాలను రైతులకు తెలియచేయాలని సూచిస్తూ మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయ సహకారంతో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ కోసం ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ప్రణాళికతో సాఫీగా జరపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నీలిమ, మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు పద్మజ, అంజిత్ రావు, ఎల్లయ్య, ఉమామహేశ్వర్, వహీద్, జిల్లా ఫైర్ ఆఫీసు ఫైర్మెన్ బాబు, లీగల్ మెట్రాలజీ, పోలీసు, ట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.

# దళిత బందులో దగా.. అనర్హులకు చోటు

**- పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించిన గ్రామస్థులు**




ములుగు, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని జాకారం గ్రామంలో దళిత బంధు విషయంలో న్యాయమైన అర్హుల కుటుంబాలకు అన్యాయం జరిగిందంటూ, అనర్హులకు చోటు దక్కింది అంటు గ్రామంలో ర్యాలీగా వచ్చి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత బంధు, గృహలక్ష్మి అర్హులైన దళితులకు అందకుండా ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు వారితో ఉండే అనుచరులకు ఉద్యోగస్తులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి, అసలైన నిరుపేద దళితులకు న్యాయం జరగడం లేదు అని వారు ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులైన దళిత పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులు స్పందించాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్యాల రాము ఓరిగంటి సురేందర్ ప్రశాంత్ వసంత యశోద దయాకర్ అంకుస్ సారయ్య మహేందర్ వెంకటేష్ కొర్నెల్ శ్రావణ్ సుధాకర్ శ్యాంబాబు వీరితోపాటు 100మంది పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

**- ఆలేర్ నియోజకవర్గం స్థాయి స్పోర్ట్స్ కిట్స్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రాష్ట్రంలోని (18000) ల క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలనే ఒక మంచి ఉద్దేశం తో ఈ కార్యక్రమమును ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆలేర్ నియోజకవర్గ స్థాయి క్రీడాప్రాంగనాలకు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి గార్డెన్స్, వంగపల్లి నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బిక్కునాయక్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగిరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జెడ్పి కృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్స్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనంజనేయులు, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు హాజరైనారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమము చాలా ఆనందాన్ని కలిగించిందని, యువత పెడదారి పట్టకుండా ఆటలపైకి వెళ్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడు కుంటారని, వాళ్ళు ఆడే ఆటలపైన ప్రభుత్వ కోట లో ప్రభుత్వ ఉద్యోగంలు పొందుతున్నారని, మన యదాద్రి జిల్లా లోని ఆలేర్ నియోజకవర్గం నుండి చాలా మంది పోలీసు ఉద్యోగాలు పొందరాని తెలిపినారు. మరియు యదాద్రి భువనగిరి జిల్లా లో పూర్తి అయిన (17) మండలాలకు, (6) మునిసిపాలిటీలకు గాను (473) స్పోర్ట్స్ కిట్స్ ఈ జిల్లాకు వచ్చినాయని, అందులో భాగంగా ఆలేర్ నియోజక వర్గం లోని 8 మండలములు ఆలేర్, ఆత్మకూర్, బొమ్మలరామారం, గుండాల, తుర్కపల్లి, మోటకొండూర్, రాజపేట్, యాదగిరిగుట్ట, 2 మున్సిపాలిటీలు ఆలేర్, యాదగిరిగుట్ట లకు ఇప్పటి వరకు పూర్తి చేసుకున్న (185) క్రీడా ప్రాంగణాలకు (24) రకాలయిన స్పోర్ట్స్ కిట్స్ ఈరోజు ఇవ్వడం జరుగుతున్నదని, ఇది చాలా ఆనందమయమని తెలిపినారు.

శ్రీ జి.వీర రెడ్డి, అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఇచ్చే క్రీడా కిట్స్ చాలా బాగున్నాయని, మేము చిన్నప్పుడు ఆడుకోవాలంటే క్రీడా పరికరాలు ఉండేవి కావని ఇప్పుడు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసే క్రీడా కిట్స్ నందు క్రికెట్ కిట్స్, వాలీబాల్ కిట్, డిస్కస్ త్రో, టెన్నికోయిట్ రింగ్, స్కిప్పింగ్ రోప్,విసిల్, టి శర్ట్స్ ఇంకా అనేక రకముల క్రీడా వస్తువులు ఉన్నాయని తెలిపినారు. ఇట్టి క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనంజనేయులు మాట్లాడుతూ ఈ క్రీడా పరికరాలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో, మున్సిపాలిటీ లలో వార్డ్ ఆఫీసర్ పర్యవేక్షణ లో ఉ ంటాయని తెలిపినారు. క్రీడా కారులు క్రీడా ప్రాంగనాలలో ఆడుకోవాలని తెలిపినారు.









## నర్సరీల నిర్వహణలో అలసత్వం వద్దు

దిలావర్‌పూర్, : నర్సరీల నిర్వహణలో అలసత్వం వహించ వద్దని, మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను నిర్మల్ అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే ఆదేశించారు. దిలావర్‌పూర్ మండలం న్యూ లోలం, గుండంపల్లి గ్రామాల్లోన్ని నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్లు, గుండంపల్లిలోని 'మన ఊరు–మన బడి' పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీలకు ఆదాయం సమకూర్చే పనుల్లో భాగంగా చేపట్టిన సెగ్రిగేషన్ షేడ్లు ద్వారా, తడి, పొడి చెత్త వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని, వాటిపై ఎక్కువ దృష్టిపెట్టాలని ఆదేశించారు. 'మన ఊరు–మన బడి' పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి, స్థానిక సర్పంచులు సంగీత, ఒడ్నం సవిత కృష్ణ, జడ్పీటీసీ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సునీల్, స్వాతి, టెక్నికల్ అసిస్టెంట్లు రమణ, వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందుల మహేశ్, బలరాం తదితరులు ఉన్నారు.

## నిలిచిన క్యాథ్‌ల్యాబ్ సేవలు

ఖమ్మం:జిల్లా సర్వజన ఆస్పత్రిలో క్యాథ్‌ల్యాబ్ సేవలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. యూపీఎస్ గదిలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ సంఘటనలో బ్యాటరీలు కాలిపోయి ముద్దలా మారాయి. పొగలు కమ్ముకొని వాసన రావడంతో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తమై ముఖ్యమైన పరికరాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం 34 బ్యాటరీల్లో 18 కాలిపోయినట్లు అధికారులు గుర్తించారు. వాటిని పునరుద్ధరించే వరకు సేవలను కొనసాగించే పరిస్థితి లేదని తేల్చారు. హృద్రోగ సమస్యలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం ఏడాది కిందట ఇక్కడ క్యాథ్‌ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించింది. అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో గుండె నాళాలు మూసుకుపోయిన వారికి ఆరోగ్యశ్రీ కింద స్టంట్స్ అమర్చడం, యాంజియోగ్రామ్ వంటి చికిత్సలు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- జనంపల్లి గ్రామం నుండి బిఅర్ఎస్ పార్టీని వీడిన కార్యకర్తలు**

**- గ్రామ శాఖ అధ్యక్షులు సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు**



రామన్నపేట, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని జనంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగారెడ్డి మరియు కమిటీ అధ్వర్యంలో పార్టీలో చేరారు. అధికార పార్టీ నడుచుకుంటున్న తీరు, అరాచకాలు తట్టుకోలేక, వివిధ రకాల సంక్షేమ పథకాలు సంబందించి అసలైన అర్హులకు చేరకుండా పార్టీ నాయకుల అనుచరులకు మేలు చేస్తూ, కార్యకర్త లను తొక్కివేసే ఆలోచన నచ్చక పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అరచలను ఎండకడుతూ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పబ్బు వెంకటేశం, రేఖ సైదులు, ప్రధాన కార్యదర్శి అక్కేనపల్లి మల్లేశం, సీనియర్ నాయకులు సంగిశెట్టి సుదర్శన్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాచమల్ల మహాలింగం, రేఖ ఐలయ్య, పండుగ మహేష్, మారసాని మల్లేష్, చొప్పరి నవీన్, పోశబోయిన నవీన్, నూకల అనిల్, వరికుప్పల రాములు, నూకల దేవేందర్, నడిగోటి సురేష్, చల్లమళ్ళ రామచంద్రారెడ్డి, మారసాని నరేష్, మేడబోయిన నర్సింహా, పండుగ నరేష్, చొప్పరి చంద్రయ్య, మల్లేష్, సింగం పరమేష్, అక్కెనపల్లి గణేష్, వంగాల రాజు, చోప్పరి రమేష్, మారసాని వెంకన్న, బట్టు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ధ్వంసం చేస్తున్న నెగటివ్ థింకర్స్..!

ఆయుధం చేసే శబ్దం కన్నా, అక్షరం పేల్చే శబ్దమే ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించగలదు. నాటికీ, నేటికీ ఏనాటికైనా అభ్యుదయం లేని అక్షరం, కలం పోరు చేయని కవి రాజ్యానికి బానిసలే! ప్రతి రోజు ప్రతి ఒక్కరి మెదడులో రెండు ఆలోచనలు పోట్లాడుతుంటాయి. ఒకటి పాజిటివ్ థింకింగ్, రెండు నెగటివ్ థింకింగ్. వాటిలో ఏది గెలుస్తుందో మీకు మీరే తేల్చుకోవచ్చు. మీరు దేనికి బలమైన ఊతమిచ్చి బలిష్టంగా ఉంచుకుంటారో అదే గెలుస్తుంది! అయితే, ప్రస్థుతం దేశం నెగటివ్ థింకర్స్‌తో విచ్చలవిడిగా పేట్రేగిపోతోంది. దానికి విరుగుడు పాజిటివ్ థాట్‌ను – పాజిటివ్ థింకర్స్‌ను బలిష్టంగా తయారు చేసుకోవడమే! మరో మార్గం లేదు. అబద్ధాలతో అధికారంలో కొనసాగాలనుకునే వారి ఆట కట్టించాలను కుంటే అది కేవలం ప్రజలకే సాధ్యం! వివేకవంతులైన ప్రజలే దేశాన్ని ముందుకు తీసుకుపోగలరు.

ప్రపంచ జ్ఞానమంతా భారతీయులదే అని చెప్పుకోకపోతే ఏమిటి నష్టం? అన్నీ మా వేదాల్లో ఉన్నాయని అనకపోతే ఎవరైనా ఏమైనా అంటారా? ఏమీ అనరంటే అనరు – పైగా ప్రపంచ దేశాలలో గౌరవం పెరుగుతుంది. అబద్ధాలతో ఎవరూ గౌరవ మర్యాదలు పొందలేరు. గత వందేండ్లలో భారతీయులు కనిపెట్టిన కొత్త వస్తువులెన్ని? వాటిమీద వచ్చిన పేటెంట్లు ఎన్ని? నోబెల్ సాధించిన భారతీయులెందరు? స్వదేశీ ఫార్ములాలతో తయారైన వస్తువుల్ని మనం నిత్యజీవితంలో ఎన్ని వాడుతున్నాం? ఆ లెక్కలన్నీ తీసిన తర్వాతే నోర్లు విప్పండి. అప్పటిదాకా అవాకులూ చవాకులూ మాట్లాడకుండా నోటికి విశ్రాంతినివ్వండి. సత్యాన్ని ఆవిష్కరించే క్రమంలో దానికి మద్దతు తెలిపేవారికన్నా, వ్యతిరేకించేవారే ఎక్కువగా ఉంటారు. కారణం ఏమిటంటే మన సంస్కృతుల పునాదులన్నీ సత్యం మీద ఆధారపడి లేవు. స్వర్గం, నరకం, పునర్జన్మ, దేవుడు, దయ్యం వంటి కల్పిత విశ్వాసాల మీద నిర్మించబడ్డాయి కాబట్టి!

నెగటివ్ థింకర్స్ – వాదనలు ఎలా ఉంటాయో చూద్దాం. దేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)ని ఎవరు ప్రారంభించారు? భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. ఎప్పుడూ? 1956లో – ఆ ప్రారంభానికి పెట్టిన పెట్టుబడి ఎంత? ఐదుకోట్లు! ఇప్పుడు దాని విలువ 31లక్షల కోట్లు! గత సంవత్సరం (2021) ఎల్ఐసీ తన లాభంలో ప్రభుత్వానికి ఇచ్చిన వాటా 2611కోట్లు! మరి ఇంతటి గొప్ప సంస్థని, లాభాలు తెచ్చే సంస్థని అమ్మకానికి పెట్టిందెవరూ? మహారాజశ్రీశ్రీ చౌకీదార్ మోడీ సర్కార్! ఈ విషయాలన్నీ అలా ఉంచి, ఇంతకీ దేశాన్ని నాశనం చేసిందెవరో చెప్పండి! నెహ్రూ! నెహ్రూ!! నెహ్రూ!!! ఇదీ ప్రస్థుత నెగటివ్ థింకర్స్ వాదన! జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉచ్చరించడానికి కూడా అర్హతలేని వారు... ఆయన వల్లే దేశం ఎన్నో అనర్థాలకు గురైందని మాట్లాడుతున్నారు. దేశం నెగటివ్ థింకర్స్ చేతిలో చిక్కి విలవిలాడుతోంది. ఇక్కడ ఒకే ఒక్కడైన సావర్కర్ గురించి కూడా చెప్పుకోవాలి. ఎందుకంటే ప్రస్థుత ఈ దేశభక్తులకు ఆదర్శపాయుడు ఆయనే కాబట్టి!

బీజేపీ వారికి సావర్కర్ ఎందుకు మహనీయుడయ్యాడు. అంటే ఆయన్ని నాటి బ్రిటిష్ ప్రభుత్వం నెంబర్‌వన్ దేశద్రోహిగా ప్రకటించింది కాబట్టి! ఒక బ్రిటిష్ అధికారి హత్యకోసం తన సహచరుడికి తుపాకి ఇచ్చినందుకు లండన్‌లో వినాయక్ సావర్కర్‌ను అరెస్ట్ చేసి, ఇండియాకు తీసుకుని వస్తూ ఉంటే, ఆయన ఫ్రాన్స్ తీరం వద్ద తప్పించుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇండియాలో విచారణ తర్వాత జీవిత ఖైదు విధించబడి అండమాన్‌లోని సెల్యూలార్ జైలుకు పంపబడ్డాడు (1911). అక్కడ ఒక ఏడాది గడిపేసరికి జవసత్వాలు ఉడిగి, బ్రిటిష్ అధికారులకు క్షమాపత్రం సమర్పించాడు. తన తప్పును ఒప్పుకుంటూ, ఇక ముందు బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడిగా ఉంటానని, తనను దయతో విడుదల చేస్తే – భారతీయ యువతీయువకుల్ని భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా అడ్డుకుంటాననీ... వారిని తనలాగే బ్రిటిష్ భక్తులుగా మార్చుతాననీ విన్నవించుకున్నాడు. చివరకు రెండేండ్ల తర్వాత విడుదలై పూనె చేరుకున్నాడు. ఐదేండ్లపాటుఏ రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనకుండా, కేవలం బ్రిటిష్ అధికారికి వార్తలు మోస్తుండేవాడు.

# సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని నిలదీసిన గ్రామస్తులు

**- మరోవైపు నల్లా నీళ్లు ఏరులై పారుతుంటే.. మాకెందుకు రావు**

**- గ్రామ నిధులు.. గ్రామ అభివృద్ధి పనులపై నీలదీసిన గ్రామస్థులు**





ములుగు, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ములుగు మండలం పరిధిలోని కన్నాయిగూడెంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శిల పై అసహనం వ్యక్తం చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విధి లైట్లు వెలగడం లేదు.. విషపురుగులైన పాములు, తేళ్లు రోడ్లపైకి వస్తున్నాయని, చీకట్లో అవసరమున్నా బయటికి రావాలంటేనే భయంగా ఉందని, అలాగే నల్లా నీళ్లు రావడం లేదని.. గ్రామానికి మరోవైపు నల్లా నీళ్లు ఏరులై పారుతుంటే.. మాకెందుకు రావంటూ గ్రామంలోని మహిళలు, యువకులు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడుతూ గ్రామ నిధులు మరియు గ్రామ అభివృద్ధి పనులపై నీలదీశారు.

# మెప్మా అవకతవకలపై విచారణ



రేపల్లె: స్వయం సహాయక సంఘాల పేరుతో వివిధ బ్యాంకులలో రుణాలు పొంది, చెల్లించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ బాపట్ల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ హెచ్చరించారు. పురపాలకసంఘం ఆధ్వర్యంలోని మెప్మాలో ఇటీవల జరిగిన అవకత వకలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రేపల్లె శాఖలో నిరక్షరాస్యుల పేరుతో రుణాలు పొందిన మాట వాస్తవమే అన్నారు. మొత్తం జీడిసిసి బ్యాంకులో 11 గ్రూపులు 2021లో సుమారు 36 లక్షల 53 వేల రూపాయలు రుణాలు పొందారని తెలిపారు. వీటిలో 7 గ్రూపులకు గాను 8 లక్షల రూపాయలు రికవరీ అయ్యాయని, మరో నాలుగు గ్రూపుల కింద రూ.28 లక్షలు రికవరీ చేయాల్సి ఉందని అన్నా రు.రుణాలు పొంది రికవరీ చేయని గ్రూపులకు ఇప్పటికే నోటీసులు అందజేసినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల కుంభకోణంలో సీఓల పాత్ర లేదన్నారు. మెప్మాలో పనిచేస్తున్న కొందరు గ్రూప్ సభ్యులు ఆర్పీని ప్రసన్నం చేసుకుని అడ్డదారుల్లో రుణాలు పొందినట్లు వివరించారు. బ్యాంకు అధికారులు సభ్యులకు రుణాలు మంజూరు చేసేటప్పుడు మెప్మా వెబ్‌సైట్‌లో పొదుపు సంఘాల ఆధార్ సీడింగ్ ను పరిశీలించాలని తెలిపారు.బ్యాంకులకు తప్పుడు సమాచారం అందించి రుణాలు పొందినవారు తక్షణం చెల్లించేలాగా బ్యాంకు అధికారులు మెప్మా సిబ్బంది ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. రికవరీ చెయ్యని వారిపైనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, మెప్మా సీఎంఎం సుగుణ, ఆర్పీలు పాల్గొన్నారు.

# మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కలెక్టరేట్ ఎదుట ధర్నా విజయవంతం**

**AIRTWF రాష్ట్ర కార్యదర్శి గాదే ప్రభాకర్ రెడ్డి**




హనుమకొండ, అక్టోబర్ 06 (తీన్మార్ న్యూస్): ఆల్ ఇండియా ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది ఏఓకి, వినతిపత్రం సమర్పించారు. ధర్నా ఉద్దేశించి తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గాదే ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారు. ఉద్యోగాలు లేక వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవు కావున వీరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి రోజు కష్టపడ్డ సొమ్ము విపరీతమైన పెనాల్టీలకు, చార్జీలకే సరిపోతుందని, కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితిలో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో కూడా ట్రాక్టర్ల వినియోగం పెరిగింది. వీటి అన్నిటిని ఫలితంగానే జాతీయ ఉత్పత్తిలో కూడా రవాణా రంగం ప్రధాన పోషిస్తున్నది, కానీ నేడు బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం రోడ్డు భద్రత బిల్లు 2019 చట్టం చేసిందంటూ విమర్శించారు. టోల్ గేట్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించాలని, గ్రీన్ టాక్సీ రద్దు చేయాలని, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు, పెనాల్టీలు తగ్గించాలని, ప్రమాద బీమా 10 లక్షలు పెంచాలని, కార్మికులు కోరినచోట అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలని, బంగారు తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పుకునే పాలకులు ఇంతవరకు డ్రైవర్లకు పథకాలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది దేవేందర్, జి యాకయ్య, సుధాకర్, రవి, సారంగపాణి, పోచయ్య, రాజేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం



విజయనగరం :రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించింది. నాలుగేళ్లుగా ఏటా తగ్గుతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఎప్పుడూ లేని నిబంధనలను ఈ ప్రభుత్వం తెరపైకి తీసుకురావడమే ఈ పరిస్థితికి కారణమని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. జిల్లాలో వందలాది మంది ఈ వ్యాపారంపై ఆధారపడి బతుకుతున్నారు. భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరగక అప్పులు చేసుకుని జీవనం సాగిస్తున్నవారు ఉన్నారు. మరోవైపు అపార్ట్‌మెంట్, గ్రూప్‌హౌస్‌ల నిర్మాణం కూడా ఎక్కడికక్కడ ఆగిపోయే పరిస్థితి నెలకొంది. నిర్మాణ వ్యయం పెరిగిపోవడం ఒక ఎత్తయితే.. నిబంధనలు గుదిబండగా మారుతున్నాయి. పదేళ్లు దాటి 40 ఏళ్లుగా ఉన్న పంచాయతీ లే అవుట్‌లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా నిబంధనలు పెట్టడంతో కొనుగోలు దారులు రాక, అమ్మకాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రోడ్డు నిబంధనలు అమల్లోకి తీసుకురావడం, వీఎంఆర్‌డీఏ అనుమతులు తప్పనిసరి చేయడం, పాత లేవుట్‌లు కొనుగోలు చేసేందుకు కూడా ముందుకు రాకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తంభించింది. ఈ ప్రభావం రిజిస్ట్రేషన్ శాఖపై పడింది. గతంలో వున్న గ్రూప్‌హౌస్ కొనుగోలులో కూడా ప్లాన్ అనుమతులు తప్పనిసరి చేయడంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి.

# ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేదా!




విశాఖ బ్యూరో : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఆధునీకరణ పనుల పేరుతో వేలాడే జెట్టీలను నిర్మించి ప్రమాదాలుగనక చోటుచేసుకుంటే ఆ వంకతో అక్కడ నుంచి శాశ్వతంగా మత్స్యకారులను తరలించే ఆలోచన దీని వెనుక ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫింగర్ జెట్టీలు నిర్మించాలని మత్స్యకారులు కోరుతుండగా ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైంది. దీనిపై మత్స్యకారుల అభిప్రాయాలు తీసుకోకుండానే కేంద్ర, రాష్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలని చూస్తున్నాయి. దీనివల్ల తమకు ఉపయోగం ఉండదని మత్స్యకారులు చెప్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 11జెట్టీలు ఉన్నాయి. ఇవి మత్స్యకారులకు ఎంతోగానే ఉపయోగపడుతున్నాయి. పెరిగిన అవసరాల దృష్ట్యా ఇవి చాలడం లేదు. దీంతో, కొత్త జెట్టీల నిర్మాణం తెరపైకి వచ్చింది. అప్పట్లో రూ.40 కోట్లతో డిపిఆర్ తయారైంది.గత టిడిపి ప్రభుత్వం రూ.23 కోట్లకు పాలనా ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి చేయకపోవడంతో ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్రంలో అధికారంలోన్న బిజెపి ప్రభుత్వం జెట్టీల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణంపై వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక 2019లో వీటిపై మళ్లీ చర్చ మొదలైంది. అప్పటి కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి గిరిధర్ సింగ్ విశాఖ హార్బర్‌కు విచ్చేసి రూ.100 కోట్లతో ప్రణాళికలు తయారు చేసి వెళ్లిపోయారు. కానీ, ఒక్క రూపాయి విడుదల కాలేదు. ఈలోగా 2022లో ఈ డిపిఆర్ రూ.150 కోట్లకు ఎగబాకింది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పక్కనే ప్రయివేట్ విసిటిపిఎల్ విస్తరణ బెర్తు ఏర్పాటు కావడంతో ప్రయివేట్ వ్యాపారుల లాభార్జనే ధ్యేయంగా ఫింగర్ జెట్టీకి కాకుండా ఫ్లోటింగ్ జెట్టీ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారు. 20 ఏళ్లుగా ఒక్క వెసెల్‌ను కూడా తీయడానికి కృషి చేయలేదు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 700 వరకూ మెకనైజ్డ్ (ఆధునిక బోట్లు), మరో మూడు వేల వరకూ చిన్నచిన్న బోట్లూ ఉన్నాయి. మొత్తంగా 15 వేల మంది మత్స్యకా రులు ఈ హార్బర్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలు, కోల్డ్ స్టోరేజీ, శానిటేషన్ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. 200 బోట్ల కోసం మాత్రమే గతంలో 11 జెట్టీలను నిర్మించారు. ఓ వైపు బోట్లు సంఖ్య పెరుగుతున్నా జెట్టీల సంఖ్య పెరగలేదు. మరోవైపు ఉన్న జెట్టీల్లో కొన్నింటిపై కోస్ట్‌గార్డ్‌ల పెత్తనం ఉండడంతో మత్స్యకారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో బోట్ల నిలుపుదలకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మత్స్యసంపదను సముద్రం నుంచి వేగంగా తెచ్చుకుని అమ్ముకోవడం, రవాణాకు అనువుగా ఉండేలా ఆధునీకరణ జరగాలని, కొత్తగా ఫింగర్ జట్టీలు నిర్మించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఫ్లోటింగ్ జెట్టీలతో సమస్యలు తలెత్తనున్నాయని, దీనిపైకి 30 మంది మత్స్యకారులు వెళితే జెట్టీ మునిగిపోవడం ఖాయమని మత్స్యకార సంఘం నాయకులు చంద్రశేఖర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఫింగర్ జట్టీపైకి వందమంది వెళ్లినా ఏమీకాదని పేర్కొన్నారు. బోట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ఫ్లోటింగ్ హార్బర్ జెట్టీపై అభిప్రాయం తీసుకోలేదని ఆయన అంటున్నారు.

# సిరులు కురిపిస్తున్న కెపి ఉల్లి



చాపాడు ఉల్లి పేరు వినగానే మార్కెట్లో ఎవరి నోట విన్నా ఘాటు వినిపిస్తుంది. కెపి (కృష్ణా పురం) ఉల్లి ధరలు మరింత ఘాటుగా ఉ ఒడటంతో సాగు చేసిన రైతులకు ఈ ఏడాది సిరు లు కురిపిస్తున్నాయి. రెండేళ్ల కంటే అధిక ధరలు పలుకుతున్నాయి. ఈ ఏడాది కెపి ఉల్లికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఏర్పడింది. గతంలో పండించిన పంటను అమ్మకం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చేది. ఈ ఏడాది పంట పోలాలోకి వ్యాపారులు వరుస కడుతున్నారు. నూర్పిడి చేసిన వెంటనే కొనుగోలు చేసి తరలిస్తున్నారు.కెపి ఉల్లి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది రూ.పది సంపాదించుకునే అవకాశం ఏర్పడింది. కొన్నేళ్లుగా పండించిన పంటను అమ్ముకునేందుకు మాత్రం నానా కష్టాలు పడాల్సి వచ్చేది. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు .విత్తనాలు కిలో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఎకరాకు 23 కిలోల వంతున వినియోగించారు. ప్రస్తుతం నూర్పిడి చేసేందుకు రూ.10 వేలు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత నెలలో వర్షాలు పడటంతో ఉల్లిగడ్డలు కుళ్లి ఇబ్బందికరంగా మారి దిగుబడి మాత్రం తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. క్వింటా రూ.9500 నుంచి రూ.10 వేలు పలుకుతుండటంతో దళారులు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. అలాంటి విదేశీ ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం గతంలో నిషేధించడంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడేవారు. ఈ ఏడాది రైతులకు సమస్య తొలగిపోయినది. స్థానికంగా అమ్మకం చేయాలంటే ధళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి పలు రోగాలను నయం చేసే గుణం కలిగి ఆరోగ్యప్రదాయినిగా పేరుగాంచినది. రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలో సాగైన ఉల్లిపాయలకు ఈశాన్య ఆసియా దేశాలైన సింగపూర్, మలేషియా, దుబాయి, హాంకాంగ్, శ్రీలంక దేశాలలో మంచి డిమాండ్ ఉంది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై గతంలో నిషేధం విధించింది. ప్రస్తుతం నిషేధం ఎత్తివేయడంతో ధరలు బాగా ఉన్నాయి. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగుమతుల అవసరాలకు పండించే ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి కెపి ఉల్లి ఎగుమతులపై నిషేధం తొలగించినది. జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది 4వేల ఎకరాలలో ఉల్లి పంట సాగైంది. దాదాపుగా 15 వేల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రైతులు ఉల్లి పంటను ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో సాగు చేయడం ఆనవాయితీ. ప్రారంభంలో క్వింటా కెపి ఉల్లి ధర రూ.8 వేలతో ప్రారంభమై ప్రస్తుతం రూ.10 వేల వరకు పెరిగాయి. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

# అక్రమంగా కర్నాటకకు కంకర తరలింపు



బొమ్మనహాల్ :అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రానికి కంకర తరలుతోంది. బొమ్మనహాల్ మండలంలోని నేమకల్ గ్రామంలోని కంకర మిషన్ల నుండి రోజూ వచ్చే కంకర బోట్, రాజి పౌడర్‌ను యాజమాన్యం కర్ణాటకకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైన్స్, జియాలజీ శాఖల నుండి అనుమతిపొందిన వారే టన్నుల ప్రకారం కంకర బోట్, రాజి పౌడర్ కర్ణాటకలో అమ్మాల్సి ఉంటుంది. కాసులకు కక్కుర్తిపడి అక్రమంగా కంకర కర్ణాటకకు తరలుతున్నా మైన్స్ అండ్ జియాలజీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ప్రయివేటు కంకర మిషన్ల యాజమన్యాంతో కుమ్మక్కై తూతూ మంత్రంగా ట్రిప్ సీట్లు మంజూరుచేసి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండిపడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కంకర మిషన్ యజమానులు సైతం బళ్లారిలో నివాసం ఉంటున్నందున వారి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. అధికారులు కంకర తోలేందుకు స్థానికంగా ఉన్న టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులకు అనుమతులు ఇవ్వకుండా కర్నాటకలోని బళ్లారిలో ఉండే వ్యాపారులకు టిప్ సీట్లు అందజేస్తున్నట్లు సమాచారం. బొమ్మనహాల్ మండలంలో కంకర ఫ్యాక్టరీలు బోలెడు ఉన్నా స్థానికంగా భవన నిర్మాణాలకు కంకర అందుబాటులో ఉండడంలేదు. ప్రతిరోజు సుమారు 20 టిప్పర్ల పైబడి కంకర కర్ణాటక రాష్ట్రానికి వెళ్తున్నట్లు నెమకల్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆంధ్రాలో కంకర మిషన్లు ఉన్నా లాభాలు మాత్రం కర్ణాటక వారికే దక్కుతున్నాయని వాపోతున్నారు. పునాదులకు అవసరమైన బోట్ రాస్ తమకు దొరకడం లేదు.. కర్ణాటకలోని వారికి మాత్రం కేవలం గంట సమయంలోనే అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అనుమతులు లేని కార్ణాటక టిప్పర్లు ఆంధ్రాలో ప్రవేశించి కంకర లోడు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. క్వారీల్లో 20 అడుగుల లోతు మాత్రమే బ్లాస్టింగ్ చేయాలి. సుమారు 50 అడుగులకు పైబడి బ్లాస్టింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు అక్రమ కంకర రవాణాను అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


# అభ్యంతరాలుంటే తెలపండి : కలెక్టర్



చిత్తూరు:ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరిగిందని అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆధార్ లింకేజీ మార్చి 31వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ అధికారిగా వ్యవహరిస్తున్న డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2023 మేరకు ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 15లక్షల 43వేల 730 మంది ఉన్నారని, ఇందులో పురుషులు 7,65, 833 కాగా, మహిళలు 7,77,784 మంది ట్రాన్స్ జెండర్‌లు 113 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి 1000 మంది పురుషులకు 1016 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలు ఎక్కువగా నగిరిలో ఉన్నారని తక్కువగా కుప్పం నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ జాబితా విడుదల చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో 54,237 మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోగా, టీచర్ల స్థానానికి సంబంధించి 3,545 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మొత్తం ఎమ్మెల్సీ స్థానానికి గాను ప్రస్తుత ఆరు జిల్లాల పరిధిలో 383061 మంది, టీచర్ల స్థానానికి 26, 888 మంది ఓటర్లుగా నమోదు అయి ఉన్నారని ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో వారీగా ఇప్పటికే జాబితాలు ఇవ్వడం జరిగిందని ప్రతి 14మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇటీవల మార్పులు చేర్పుల్లో కొంత సంఖ్య పెరగడంతో ఈ ప్రతిపాదనలను తిరిగి పంపడం చేశామని తెలిపారు. ఆధార్ అప్డేషన్‌కు సంబంధించి మార్చి31 వరకు సమయం ఉందని ఈ కార్యక్రమం వేగవంతంగా చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆ విధంగా అందరూ కషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే నామినేషన్ల రోజు వరకు స్వీకరించడం జరుగుతుందని, టీచర్ల ఓటు నమోదు కార్యక్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, ప్రతి ఆర్డీవో కమిటీ మెంబర్లుగా ఉంటారన్నారు. జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డీవోలు శివయ్య, సజన ఇతర తహశీల్దార్లతో పాటు రాజకీయ పార్టీల నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు, బహుజన సమాజ్ పార్టీ నుంచి నాగరాజు, బిజెపి నుంచి రామభద్ర, సిపిఐ నుంచి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మురుగేష్ లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్



ఒంగోలు : ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంఘాల నేతలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈనెల 26న ఒంగోలులో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా రైతు సంఘాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ ఉత్తర భారతదేశం హర్యానాలోని జుండ్ కేంద్రంగా ఈనెల 26న లక్ష ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ రైతు సంఘాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతులు ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా 5,405 రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏడాది పాటు నడిచిన ఉద్యమం చారిత్రాత్మకమన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రపంచం గుర్తించిందని, ఐక్యరాజ్యసమితి తమ మద్దతును ఇచ్చిందన్నారు. చివరకు సుప్రీంకోర్టు కూడా కొన్ని రోజులపాటు రైతాంగ ఉద్యమాన్ని ఆపివేయాలంటూ పదేపదే కోరిందన్నారు. చివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణలు చెబుతూ మూడు చట్టాలను రద్దు రద్దు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాతపూర్వకంగా ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా ఈనెల 26న ట్రాక్టర్ల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, పట్టణాలలోని అల్పాదాయ వర్గాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను భాగమైన స్వామినాథన్ సిఫార్సులకు చట్టబద్ధం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మాండూస్ తుఫాన్ తో ప్రకాశం జిల్లాలో 11,000 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పొగాకు బోర్డు గుర్తించిందన్నారు. బోర్డు వద్ద రైతులకు సంబంధించిన రూ.635 కోట్లు నగదు ఉందని, విపత్తు సమయంలో కేంద్రం వెంటనే స్పందించి బోర్డు ద్వారా పొగాకు రైతులకు పరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 1200 కోట్లు వెంటనే మంజూరు చేసి సెప్టెంబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలివిగా విరమింపచేశామని అనుకుంటుందని, రైతాంగ ఉద్యమం తాత్కాలిక విరమణ మాత్రమేనని తెలిపారు.

# ఈసురోమంటున్న ఇళ్ల నిర్మాణం



గుంటూరు జిల్లాప్రతినిధి : జగనన్న కాలనీల్లో పక్కా గృహ నిర్మాణం మందకొడిగా సాగుతోంది. ఇప్పటి వరకు పలు కారణాలతో ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకోలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 69,912 ఇళ్లను తొలిదశలో మంజూరు చేయగా ఇప్పటి వరకు మ్యాపింగ్ చేసిన వాటిల్లో 63,361 ఇళ్లను చేపట్టారు. వీటిల్లో కేవలం 8,705 ఇళ్లు మాత్రమే పురోగతిలో ఉన్నాయి. వీటిని ఉగాది నాటికి పూర్తి చేయించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు సూచించింది. ఒక్కో ఇంటికి రూ.లక్షా 80 వేలు, మరో 35 వేలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి మొత్తం రూ.2.15 లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపట్టినా ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. మొదటి, రెండు కేటగిరిల్లో లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకునేలా చేపట్టినవి 41 వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా మరో 22 వేలు ఇళ్లు ఉన్నాయి. గుంటూరు నగర వాసులకు దాదాపు 62 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వగా 20 వేల ఇళ్లు తొలిదశలో నిర్మించాలని నిర్ణయించారు. పేరేచర్ల, ఏటుకూరు, లాం, కొర్నేపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. కొర్నేపాడులో ఒక కాలనీలో ఇంత వరకు ఒక్క ఇల్లు కూడా చేపట్టలేదు. ఇక్కడ మౌలిక సదుపాయాలు లేవు. రెండో కాలనీలో వందల సంఖ్యలో చేపట్టారు.గుంటూరు నగర వాసులకు ఇళ్లు కేటాయించిన పేరేచర్ల జగనన్న కాలనీలో18 వేల ఇళ్లు మంజూరు చేయగా 10 వేల ఇళ్లు కాంట్రాక్టరు ద్వారానే నిర్మించాలని తలపెట్టారు. కానీ ఇంత వరకు పట్టుమని 10 ఇళ్లుకూడా పూర్తి చేసి గృహ ప్రవేశం చేయించలేకపోయారు. మెప్మా, డిఆర్‌డిఎ ద్వారా జిల్లా మొత్తం మీద 25 వేల మందికి రూ.35 చొప్పున రుణాలు ఇప్పించినట్టు అధికారులు చెబుతున్నారు. అయినా ఇళ్లు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఒక్కొ ఇంటి నిర్మాణానికి రూ.లక్షా 80 వేలు కేటాయించి ఇసుక ఉచితంగా, సిమెంటు, ఇనుము ఇతర మెటీరియల్ తక్కువ ధరకు సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించారు. కానీ 48 నుంచి 72 అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న పక్కా ఇళ్లకు కనీసం నాలుగు నుంచి ఐదు లక్షలు ఉంటేనే పూర్తవుతాయని లబ్ధిదారులు చెబుతున్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో నిర్మాణం కష్టమని తెలిసినా అధికారులు లబ్ధిదారులపై వివిధ రూపాల్లో వత్తిడి తెస్తున్నారు.

# ప్రజలకు మంచి చేసే లక్ష్యంతో కలిసి పనిచేయండి

## - ఎమ్మెల్యే నంబూరు



అమరావతి:ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు కలిసి పని చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. మండల కేంద్రమైన అమరావతి లోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ కళ్యాణ మండపంలో గృహసారథుల నియామకంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి వైఎస్ ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమిస్తున్నారన్నారు. ఇప్ప టికే నియోజకవర్గంలో 72 సచివాలయాలకు కన్వీనర్ల నియామకం పూర్తైందన్నారు. అమ రావతి మండల పరిధిలోని మల్లాది గ్రామానికి చెందిన భవిరిశెట్టి హనుమంతరావును మండల సచివాలయాల కన్వీనర్‌గా నియమించడం జరిగిందన్నారు.

# ఈ రోడ్లు వేసేదెన్నడో..!



వీరవాసరం:నిధులున్నా పనులు ప్రారంభించని స్థితిలో వీరవాసరం-పెనుమంట్ర ఆర్అండ్‌బి రహదారి అధ్వానంగా ఉంది. నాలుగేళ్లుగా ఈ మార్గంలో అనేక అవస్థలు పడి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు ఈ రహదారి నిర్మాణంపై దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి. ఈ మార్గంలో వీరవాసరం రైల్వే గేటు నుండి సుమారు మూడు కిలోమీటర్ల వరకు పటిష్టపర్చడానికి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) నుండి సుమారు ఐదున్నర కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు చేపట్టడానికి కాంట్రాక్టు సైతం ఖరారైంది. ప్రస్తుతమున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా సర్వే పూర్తి చేసి కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం కూడా పూర్తి చేశారు. అయితే రోడ్డు విస్తరణ పనులు మాత్రం ఇంకా మొదలు కాలేదు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరవ్వడంతో అధికారులు కనీసం గోతులు కూడా పూడ్చకుండా వదిలేశారు. అదే సమయంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో జనాలకు కష్టాలు తప్పడం లేదు. ఏళ్ల తరబడి ఈ రహదారి విస్తరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నా అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు స్పందించకపోవడం గమనార్హం. విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు వర్షాకాలంలో పెద్దపెద్ద గోతులతో నిండి ఉంటుంది. ఈ గోతుల్లో పడి అనేక మంది గాయాల పాలైన పరిస్థితీ ఉంది. ఈ ప్రాంతంలో అడపాదడపా మరమ్మతులు చేస్తున్నా కొద్దిరోజులకే మళ్లీ యథాస్థితికి చేరడంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు కష్టాలు మాత్రం తప్పడం లేదు.

# మొక్కజొన్నలో 'మొగిలి' సమస్య..



హైదరాబాద్, : తెలంగాణలో సాగవుతున్న పంటలు చాలావరకు వైరస్, పురుగుల బారిన పడుతున్నాయి. తెగుళ్లు, పురుగుల సమస్యతో అన్నదాతలు అతలాకుతలం అవుతుండగా తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మిర్చి తోటలపై కొత్త రకం వైరస్ దాడి చేయడంతో సగానికి పైగా తోటలను రైతులు మధ్యలోనే తీసివేశారు. ఇదే నేపథ్యంలో ప్రస్తుతం యాసంగి సీజన్‌లో సాగవుతున్న పలు పంటలకు తెగుళ్లు, వైరస్‌లు సోకుతున్నాయి. దీంతో యాసంగిలో సాగవుతున్న పంటలకూ ఈ బెడద తప్పేటట్టు లేదు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో వరి తరువాత రెండో స్థానంలో సాగవుతున్న మొక్క జొన్నలో మొగిలి సమస్య ఏర్పడుతుంది. అయితే ఇది లద్దె పురుగు కారణంగా వస్తుందని భావిస్తున్నా.. నివారణకు ఎన్ని రకాల మందులు వినియోగించినా ఫలితం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో సమస్యను అరికట్టేందుకు రైతులు విరివిగా పురుగు మందులను

## పురుగులతో పంటలకు తీవ్ర నష్టం..

పిచికారీ చేస్తున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది.

పురుగుతో మొక్క పెరుగుదలపై ప్రభావం..: మొక్కజొన్నలో ప్రస్తుతం ఆశించిన పురుగులతో మొక్క పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు అంటున్నారు. అసలు ఈ సమస్య ఏ రకమైన పురుగు వలన వస్తుందనేది కూడా అంతుచిక్కడంలేదని, దీని నివారణకు ఎన్ని రకాల మందులు వినియోగించినా ఫలితం రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఈసారి వరిని తగ్గించి ఇతర పంటలు వేయమనడంతో ఈసారి మొక్కజొన్నను గరిష్ఠంగా సాగుచేస్తుండగా ఆశిస్తున్న పురుగులతో ఈసారి నష్టమం ఏర్పడుతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి లద్దె పురుగు వలన ఈ సమస్య వస్తుందని రైతులు భావిస్తున్నారు. అయితే దీని వలన మొక్క ఏపుగా పెరగ కుండా ఉండ డంతో పాటు పెరుగుతున్న మొక్క యొక్క ఆకులను మధ్య నుంచి కట్ చేస్తుంది. ఇది మొగిలిని ఎదగకుండా చేయడంతో దీని ప్రభావం మొక్క పెరుగుదలపై పడుతోంది. దీని నివారణ కోసం మొక్కలోని మొగిలి ఎదిగే స్థానంలో మొక్క మొక్కకు మందులను వేస్తున్నారు. అయినా నివారణ కాకపోగా అసలు మొక్క ఆశించిన మేర ఎదగకపోవడం గమనార్హం. ప్రధానంగా మొక్క జొన్న మొక్కలకు కాండం ఏపుగా వస్తేనే దిగుబడి ఆశించిన మేర వస్తుంది. కానీ ప్రస్తుతం మొగిలి సమస్య ఏర్పడడంతో ఇబ్బందులు తప్పవని రైతులు అంటున్నారు.

# ఇలా బాధపడేవారు.. అలా నిద్రిస్తే చనిపోయే ప్రమాదం ఉంది..



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కావాల్సినంత నిద్ర ఉండాలి.. నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టర్లు చెబుతుంటారు. సరైన నిద్ర ఉంటేనే రోజంతా ఆరోగ్యంగా ఉంటారని పెద్దలు కూడా అంటారు. రోజుకు కంటికి సరిపడ నిద్ర ఉంటే మెదడుకు ప్రశాంతత ఉండడమే కాకుండా.. అనారోగ్య సమస్యలు దరిచేరవు.. అయితే కొంతమంది ఇష్టమున్నట్టు నిద్ర పోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, చనిపోయే ప్రమాదమూ ఉంటుందంటున్నారు వైద్య నిపుణులు.. చాలామంది తమ ఇష్టమున్నట్టు నిద్రపోతుంటారు. కానీ, నిజానికి ఎడమ చేతిని తలకింద దిండుగా పెట్టి ఎడమవైపు పడుకోవడం ఆరోగ్యానికి మంచిది. అలాగే ఎడమవైపు పడుకోవడం వల్ల ఎక్కువ సేపు నిద్రించడమే కాకుండా.. ఆరోగ్యంగా ఉంటారు. అయితే.. చాలామందికి బోర్లా పడుకునే అలవాటు కూడా ఉంటుంది. అలా పడుకోవడం వల్ల వెంటనే నిద్ర పడుతుందని కొందరి నమ్మకం. కానీ,అలా నిద్రించడం చాలా ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. మూర్ఛ వ్యాధితో బాధపడేవారు నిద్రించే సమయంలో బోర్లా పడుకోవద్దంటున్నారు డాక్టర్లు. అలా పడుకోవడం వల్ల చనిపోయే చాన్సెస్ ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. పలు అధ్యయనాలు ఇదే స్పష్టం చేస్తున్నాయంటున్నారు. పిల్లల్లో చాలా మంది బోర్ల పడుకోవడం వల్ల మరణాలు సంభవించినట్లు పలు ఆధారాలున్నాయని వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50మిలియన్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. ఇల్లినాయిస్‌లోని చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జేమ్స్ టావో తెలిపిన వివరాల ప్రకారం.. అనియంత్రిత మూర్ఛ ఉన్న వారిలో మరణం అనేది సాధారణంగా నిద్ర పోతున్నప్పుడే సంభవిస్తుంది. ఈ పరిశోధన కోసం 253 మంది వ్యాధిగ్రస్తులపై పరిశోధన చేశారు. ఈ అధ్యయనం ప్రకారం.. 73 శాతం మంది మూర్ఛ వ్యాధిగ్రస్తులు బోర్లా పడుకోవడం వల్ల చనిపోయినట్టు ఆ అధ్యయనాలు తెలిపాయి.

# పూర్వ వైభవం కోసం..


ప్రభుత్వ రంగంలోని ఎయిరిండియా ను 69 సంవత్సరాల తర్వాత మళ్ళీ టాటా సన్స్ సంస్థకు కేంద్రం అప్పగించింది. ఎయిరిండియా గడిచిన కొన్ని సంవత్సరాలుగా నష్టాలతో నడుస్తోంది. యూపీఏ హయాంలోనే ఎయిర్‌లైన్స్‌ని ఎయిరిండియాలో విలీనం చేసి ఒకే సంస్థగా నడుపుతున్నారు. అయితే, ఈ సంస్థ నష్టాల ఊబిలో కూరుకుని పోవడం వల్ల వంద శాతం వాటాలను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం మినహా గత్యంతరం లేదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. టాటాగ్రూపు టాటా ఎయిర్ లైన్స్‌ని 1938లో ప్రారంభించింది. 1953లో దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మళ్ళీ టాటా సంస్థకే ఎయిరిండియాను అప్పగించడం చరిత్రలో కీలక ఘట్టం. అప్పుడు ఎలాంటి ఉద్వేగ సన్నివేశాలు చోటు చేసుకున్నాయో ఇప్పుడూ అలాంటి సన్నివేశాలే చోటు చేసుకున్నట్టు ఆ సంస్థతో అనుబంధం ఉన్న వారు తెలియజేశారు. టాటా గ్రూపు అనుబంధ సంస్థ ట్యాలెస్ గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన వేలంలో ఎయిర్ ఇండియాను 18వేల కోట్ల రూపాయిలకు సొంతం చేసుకుంది. 2,700 కోట్ల రూపాయిలు నగదు రూపంలో చెల్లించింది. మిగిలిన సొమ్మును రుణాల రూపంలో చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. దేశంలో టాటా గ్రూపు వైమానిక రంగంలో నెలకొల్పిన రికార్డులు అపూర్వమైన. అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా టాటా ఎయిర్‌లైన్ విమాన సర్వీసులను నడిపింది. ఇప్పుడు మళ్ళీ పూర్వ వైభవాన్నితెచ్చేందుకే ఈ సంస్థను టేకోవర్ చేసినట్టు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తెలియజేశారు. ఈ సంస్థ నిర్వహణను రతన్ టాటా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారనీ, ఈ సందర్భంగా ఉద్యోగులు, పైలట్లు, అధికారులందరికీ ప్రత్యేక సందేశం ఇచ్చారనీ ప్రయాణీకులకు సంతృప్తికరమైన టాటా కంపెనీ వ్యవస్థాపకుడు జేఆర్‌డీటా టా 1938లో సింగిల్ ఇంజన్ విమానాన్ని ప్రస్తుతం పాక్‌లో ఉన్న కరాచీ నుంచి ముంబాయికి తానే స్వయంగా నడిపారు.

# నా గురించి ఏమనుకుంటున్నారు.. కేసీఆర్ కొత్త సర్వే!?



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గత కొద్దిరోజులుగా మళ్లీ తనదైన శైలిలో కామెంట్లు విశ్లేషణలు విమర్శలు చేస్తూ పెద్ద ఎత్తున వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా కేంద్ర ప్రభుత్వం బీజేపీపై నిప్పులు చెరుగుతూ ప్రజల్లో కేంద్రం అన్యాయం చేస్తుందని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ విషయంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ కార్యకర్తలపై ఆందోళనలు చేయిస్తున్నారు. దీంతోపాటుగా రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంతో పాటు దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు కేంద్రం స్థాయిలో అవినీతి జరుగుతుంది అంటూ తూర్పారపడుతున్నారు గులాబీ బాస్ కేసీఆర్. అయితే ఈ కామెంట్ల ఎపిసోడ్ ఫలితాలు ఎలా ఉన్నాయో సర్వే ద్వారా తెలుసుకునేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారట. టీఆర్ఎస్ పార్టీకి చెందిన బహిరంగ సభల్లో మరోవైపు ప్రగతి భవన్ వేదిక పెడుతున్న మీడియా సమావేశాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై కేసీఆర్ విరుచుకుపడుతున్నారు. హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్లో చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో సమతామూర్తి కేంద్రంలో నెలకొల్పిన శ్రీరామానుజచార్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఆవిష్కరించారు. అయితే ఈ విగ్రహావిష్కరణకు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ స్వాగతం పలకలేదు. మరోవైపు రాహుల్ గాంధీకి బాసటగా నిలుస్తున్నారు. మోడీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి మద్దతుగా మాట్లాడుతున్న మాటలు సహజంగానే చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ చర్చను కేవలం ప్రజల వరకే పరిమితం చేయడమే కాకుండా వాటి తాలుకు ప్రయోజనం గురించి సైతం కేసీఆర్ అంచనా వేసుకుంటున్నారట. ఇందులో భాగంగా దేశంలోనే ప్రముఖ సంస్థతో కేసీఆర్ డిటెయిల్డా సర్వే చేయిస్తున్నారని సమాచారం. తెలంగాణ వ్యాప్తంగా ఈ టీమ్ వారం రోజులపాటు పర్యటించి ప్రజల నాడిపై సర్వే చేయనున్నారు. పార్లమెంట్ లో మోడీ రాష్ట్ర విభజన పై మాట్లాడిన మాటలపై ప్రజలుఎలా రియాక్ట్ అవుతున్నారు. బీజేపీని టార్గెట్ చెయ్యడాన్నీ జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు? టీఆర్ఎస్ గ్రాఫ్ ఎలా ఉంది?తెలంగాణ సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉంది..ఇలాంటి అంశాలపై సర్వే చేసి ఆరిపోర్ట్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇవ్వబోతున్నట్టుగా తెలుస్తోంది. తర్వాత కేసీఆర్ వ్యూహం ఉండనున్నట్లు చెప్తున్నారు. మొత్తంగా తానే ఆయా అంశాలపై స్పందించి తానే విశ్లేషించుకొని తానే కొత్త గేమ్ ప్లాన్ రూపొందించే ఎత్తుగడకు కేసీఆర్ ప్రణాళికలు రచిస్తున్నారని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు.

# ఐటీ సంస్థలు వర్క్ ఫ్రం హోం కు ముగింపు పలికినట్లేనా?




హైదరాబాద్, : గత రెండున్నరేళ్లుగా కరోనా మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోంది. ఈ నేపథ్యంలోనే చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వడానికి మొగ్గు చూపాయి. కేవలం అత్యవసర సేవలు ఉండే కంపెనీలు తప్ప మిగతావన్నీ సాధ్యమైన మేరకు ఇంటి నుంచి పని చేయడానికి వీలు కల్పించాయి. సుమారుగా మన దేశంలో కరోనా అడుగు పెట్టిన నాటి నుంచి కూడా కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ బెస్ట్ గా దానినే ఫాలో అవుతూ వచ్చాయి. అన్నీ రంగాల మాట అలా ఉంచితే ముఖ్యంగా ఐటీ రంగంలో ఉండే ఉద్యోగులకు ఆయా కంపెనీలు వర్క్ ఫ్రం హోం ఇవ్వడంతో పాటు అందుకు తగిన సౌకర్యాలను కూడా కల్పించాయి. ఇదే దారిలో దేశీయంగా ఉన్న అనేక స్టార్టప్ కంపెనీలు ఇతర సంస్థలు నడిచాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం హైదరాబాద్ లో ఉండే చాలా స్టార్టప్ కంపెనీలు ఇతర ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీస్ నుంచి పని చేయించే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఉన్న ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రప్పించాలని చూస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఇటీవల తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు పెట్టిన మీడియా సమావేశమే. రాష్ట్రంలో కొవిడ్ మూడవ వేవ్ ముగిసిందని ఆ సమావేశంలో ఆయన చెప్తుకొచ్చారు. అదేరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగులను ఆయా కంపెనీలు తిరిగి ఆఫీసులకు పిలవాలి అనుకుంటే పిలవచ్చని ఆయన సూచించారు. దీంతో ఇప్పటి వరకు వర్క్ ఫ్రం హోంతో పని కానిస్తున్న ఐటీ కంపెనీలు తిరిగి కంపెనీ నుంచి పని చేసే విధానానికి తెరపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ ఉద్యోగులను ఆఫీసులు పిలవడం రిస్క్ తో కూడు కున్నది అయినా కానీ ఇందుకు తగిన జాగ్రత్తలు కూడా ఆయా కంపెనీలు పాటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కరోనా మహమ్మారి దేశంలో విలయ తాండవం చేసినప్పుడు అనేక కంపెనీలకు వర్క్ ఫ్రం హోం బెస్ట్ ఆప్షన్ గా కనిపించింది. దీంతో అనేక కంపెనీలు ఇందుకు తగ్గట్టుగా పని విధానాన్ని మార్చుకున్నాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. దేశంలో పాజిటివిటీ రేటు కూడా బాగా తగ్గింది. ఇంకా తెలంగాణలో అయితే భారీగా పడిపోయింది. దీంతో ఉద్యోగులను ఆఫీస్ నుంచి పనిచేయించడానికి కంపెనీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఇప్పటికే హైబ్రిడ్ విధానాన్ని పాటిస్తున్న చాలా కంపెనీలు ఈ ఏడాది జనవరిలో ఉద్యోగులను ఆఫీస్ కు పిలవాలని భావించాయి. కానీ అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒమిక్రాన్ అడుగు పెట్టింది. దీంతో కేసుల సంఖ్య కేవలం వారం రోజుల్లోనే భారీ స్థాయిలో పెరిగాయి. వ్యాప్తి కూడా ఎక్కువ ఉండడంతో నాడు తీసుకున్న నిర్ణయాన్ని ఆయా సంస్థలు పునరాలోచించి వెనకడుగు వేశాయి. ఈ నేపథ్యంలోనే వర్క్ ఫ్రం హోం మరోమారు పొడిగించాయి. ఇలా ఆ నాడు ఆఫీసుకు పిలవాలి అని భావించిన కంపెనీలు అన్నీ కూడా నేడు ఉద్యోగులను వెనక్కి పిలిపించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

# రాజ్యాంగపై చర్చ చేయకుండా బిజెపి కుట్రలు

**దమ్ముంటే అసమానతలపై చర్చించాలి**
**కేంద్రం పాలనా తీరుపైనా చర్చించాలి**
**యాదాద్రి అభివృద్ధికి సంకల్పం పూర్వజన్మ సుకృతం**

యాదాద్రి భువనగిరి, : కెసిఆర్ లేవనెత్తిన రాజ్యాంగ ఆకాంక్షలపై చర్చచేయాలే తప్ప బిజెపి నేతలు అతిగా విమర్శిస్తూ సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. కేవలం మోడీని, ఆయన పాలనను మెచ్చుకోవడం తప్ప బిజెపి నేతలకు మరో విషయం తెలియదన్నారు. మోడీ పాలనే సరిగా ఉంటే గ్యాస్, డీజిల్ ధరలు ఎందదుకు పెరుగుతాయని,చేనేత రంగం ఎందుకు ఆగమై పోతుందని అన్నారు. జిఎస్టీతో పన్నులు బాదడం తప్ప మోడీ సాధించిన ఘనత ఏంటో చెప్పాలన్నారు. సిఎం కెసిఆర్‌లా విద్యుత్,నీటి సంస్కరణలు తీసుకుని రాగలరా అని ఆమె బిజెపి నేతలకు సవాల్ చేశారు. ముఖ్యమంత్రి ఆశిస్సులు యాదాద్రికి సంపూర్ణంగా ఉన్నాయని, ఆయన సహకారంతో ఈ కొత్త జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. యాదాద్రి ఆలయం పునర్నిర్మాణంతో ఈ ప్రాంతం అంతర్జాతీయ ఖ్యాతి దక్కుతుందని అన్నారు. ఇప్పటికే పనులు శరవేంగగా పూర్తి కావస్తున్నాయి, ప్రారంభోత్సవానికి సకలం సిద్దంగా ఉందని అన్నారు. ఓ వైపు జిల్లా ఏర్పాటు,మరోవైపు యాదాద్రి ఆలయ అభివృద్ధి అన్నది తమ పూర్వజన్మ సుకృతమన్నారు. ఇది సిఎంగా కెసిఆర్ తమకిచ్చిన వరంగానే భావిస్తున్నామని అన్నారు. కెసిఆర్ లేకుంటే ఇవి జరిగేవికావన్నారు. పరిపాలన సౌలభ్యత, ప్రజల అవసరాల కోసమే కొత్త జిల్లాలు మండలాలు ఏర్పాటు జరిగిందన్నారు. ప్రజలకు పూర్తి సౌకర్యాలు అందుబాటులో ఉండేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పుడు కొత్త కార్యాలయయాలు కూడా అందుబాటులోకి వచ్చేలా శంకుస్థాపనలుచేసుకున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన జిల్లాల విభజనతో ప్రజల చెంతకు పాలన వచ్చిందని ఎమ్మెల్యే కొనియాడారు. జిల్లాల ఏర్పాటు తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని ఆమె అభివర్ణించారు. ఉద్యమ నాయకుడే సీఎం కావడంతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిల్చిందన్నారు.

ఒకపక్క ఉద్యమానికి రూపకల్పన చేస్తూనే సాధించుకున్న రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించారన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అనుభవం లేని మంత్రులు, ఎమ్మెల్యేలతో రాష్ట్రం అభివృద్ధి చెందదని అవాకులు చెవాకులు పేలిన ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యేలా సీఎం పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేవలం అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగటాన నిలిపాని పేర్కొన్నారు.

# క్యాష్‌లెస్ క్లెయిమ్ తిరస్కరిస్తే.. కుదరదు

కరోనా రెండో విడతలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోంది. ఆరోగ్య బీమా కలిగిన వారు సాధారణంగా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య చికిత్సలను పొందొచ్చు. కానీ, ప్రస్తుత కరోనా మహమ్మారి కాలంలో చాలా ఆస్పత్రులు నగదు చెల్లించేవారికే చికిత్సలు అందిస్తూ బీమా ప్లాన్లపై నగదు రహిత వైద్య సేవలను తిరస్కరిస్తున్నాయి. దీంతో ఐఆర్‌డీఏఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. నగదు రహిత కరోనా చికిత్సల క్లెయిమ్‌లను తిరస్కరించొద్దంటూ బీమా కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఆస్పత్రులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పాలసీదారులకు నగదు రహిత వైద్య చికిత్సలు అందేలా చూడాలని కోరింది. కొన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులు కరోనా చికిత్సలకు అధిక రేట్లను వసూలు చేయడమే కాకుండా.. నగదునే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆస్పత్రుల వైఖరి వల్ల పాలసీదారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రా ణాలను కాపాడుకోవాల్సిన పరిస్థితుల్లో నగదు కోసం పాట్లు పడేలా పరిస్థితులను ఆస్పత్రులు మార్చేశాయి. ఇటువంటి ప్రతికూలతలు ఎదురైతే పాలసీదారుల ముందున్న మార్గాలేంటో చూద్దాం... బీమా సంస్థలు, ఆస్పత్రులు కుదుర్చుకున్న సేవల ఒప్పందాన్ని అమలు చేసే దిశగా బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏఐ) ఇప్పటికే రెండు పర్యాయాలు సర్క్యులర్‌లను జారీ చేసింది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి.. నిబంధనలను పాటించాలంటూ ఆస్పత్రులను కోరింది. "నగదు రహిత చికిత్సలు అందుబాటులో ఉన్నట్టు పాలసీదారు గుర్తించినట్టయితే.. పాలసీ ఒప్పందం మేరకు ఆయా నెట్‌వర్క్ ఆస్పత్రిలో నగదు రహిత వైద్యం పాలసీదారుకు అందేలా బీమా సంస్థలు చర్యలు తీసుకోవాలి" అని తన ఉత్తర్వుల్లో ఐఆర్‌డీఏఐ కోరింది.

నగదు రహిత వైద్యాన్ని ఆస్పత్రి తిరస్కరిస్తే.. అందుకు వీలు కల్పించాలని కోరుతూ పాలసీదారులు థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ (బీమా సంస్థ తరఫున క్లెయిమ్ సేవలు అందించే మూడో పక్షం/టీపీఏ)కు అధికారికంగా తెలియజేయాలి. అప్పటికీ నగదు రహిత వైద్యం లభించకపోతే.. ఆస్పత్రికి వ్యతిరేకంగా బీమా సంస్థకు నేరుగా ఫిర్యాదు దాఖలు చేయాలి. నగదు రహిత వైద్యం పాలసీదారులకు ఎంతో శ్రమను తప్పిస్తుంది. కనుక ఒక నెట్‌వర్క్ ఆస్పత్రి ఈ సేవను తిరస్కరించినట్టయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ సమయం వేచి చూసే పరిస్థితి ఉండదు.

# హైదరాబాద్ టూ విశాఖ.. సినీ పరిశ్రమ.. దారెటు...

హైదరాబాద్, : సినిమా పరిశ్రమను విశాఖపట్నానికి ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం అక్కడ స్టూడియోల నిర్మాణం, షూటింగుల కోసం భూసేకరణకు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించేసింది. విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి పరిసర ప్రాంతాల్లో సినీ పరిశ్రమ కోసం ప్రత్యేకంగా భూ నిధిని ఏర్పాటు చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు తెలుస్తోంది. సినీ స్టూడియోలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే ప్రైవేటు వ్యక్తులకు కూడా భూములు కేటాయించాలని జగన్ రెడ్డి సర్కార్ నిర్ణయించిందని అంటున్నారు. అయితే.. సినీ పరిశ్రమ ఏపీకి వస్తుందో రాదో తెలీదు కానీ.. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఆర్థికంగా దివాళా తీసిన ఏపీ పరిస్థితిని చూసిన పారిశ్రామికవేత్తలు మాత్రం ఒక్కొక్కరుగా హైదరాబాద్ తరలిపోతున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక పరిస్థితికి తోడు వైసీపీ సర్కార్ చేతకాని తనం, జగన్ రెడ్డి మొండి వైఖరితో విసిగిపోయిన పారిశ్రామికవేత్తలు వలసబాట పట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇప్పటికే 6 లక్షల 20 కోట్ల అప్పుల్లో ముంచేసిన వైసీపీ సర్కార్ ఏ ఒక్క పరిశ్రమకూ కనీస సౌకర్యాలు, రాయితీలు కూడా కల్పించలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే తెచ్చిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించే దుస్థితిలోకి ఏపీ వెళ్లిపోయిందని ఆర్థిక రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏపీకి రాజధాని నగరం లేకుండా చేయడమే కాకుండా.. కనీస వసతి రహదారులు కూడా లేని దుస్థితికి ఏపీని తీసుకెళ్లింది వైసీపీ సర్కార్. ఒక పక్కన సౌకర్యాలు ఉండవు, మరో పక్కన రాయితీలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆపైన ఎవరైతే నాకేంటి అనే మొండివైఖరి.. ముడుపులు ముట్టనిదే ఏ పనీ జరగని దుస్థితి.. ఇలాంటి పరిస్థితుల్లోనే పారిశ్రామికవేత్తలు పక్కరాష్ట్రానికి దారి వెతుక్కునేలా చేశాయనే విమర్శలు వస్తున్నాయి.నిజానికి రోజువారీ కార్యక్రమాల కోసం కూడా అప్పులు చేయాల్సిన దుస్థితిలోకి ఏపీని జగన్ సర్కార్ నెట్టేసిందని అంటున్నారు. రాజధానిని నిర్మించరు, రోడ్లు వేయరు. విద్యుత్ కొరత సమస్య వచ్చి పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖ, తిరుపతి, రాజమండ్రిల్లో సినీ పరిశ్రమ కోసం భూములు కేటాయిస్తామంటూ జగన్ సర్కార్ ముందుకు రావడం వెనుక పెద్ద స్కెచ్ ఏదో ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సినిమా స్టూడియోల కోసం ఇచ్చిన భూముల పరిసరాల్లో రియల్ ఎస్టేట్ దందా చేసి, భారీగా కాసులు దండుకోవాలనే కుతంత్రం ఏదో ఈ నిర్ణయం వెనుక ఉందని అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటవుతుందని అనేక మంది పారిశ్రామికవేత్తలు కోట్లాది రూపాయలు పెట్టుబడులతో గతంలో ముందుకు వచ్చారు. అయితే.. రాజధాని పరిస్థితి అయోమయంగా మారడంతో వారంతా మనసు మార్చుకుని, ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారంటున్నారు. వైసీపీ సర్కార్ అనాలోచిత విధానాలతో ఖజానా ఖాళీ అయిపోయింది. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలతో పెట్టుకున్నారు. అభివృద్ధి జాడ కంచు కాగడా పెట్టి వెదికినా కనిపించడం లేదు. పైపెచ్చు వంది మాగధులు, అస్మదీయులకు నామినేటెడ్ పోస్టుల పేరిట కోట్లాది రూపాయలు దోచిపెడుతున్న వైనం. చివరికి ఏపీ ఇంతలో ఆర్థికంగా కోలుకునే పరిస్థితి ఏ కోశానా కనిపించడం లేదని అంటున్నారు

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**